

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 16 | సెప్టెంబర్ | 2025 | పేజీలు :22


## స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది కేసీఆర్ ప్రభుత్వమే



2 లో

- ఆనాటి ప్రభుత్వం విడుదల చేసిన పనులనే కడియం శ్రీహరి నేను తెచ్చానని చెప్పుకుంటూ తిరుగుతున్నాడు
- స్టేషన్ ఘనపూర్ నియోజవర్గానికి తప్పకుండా ఉప ఎన్నిక వస్తుంది
- కడియం బీఆర్ఎస్ పార్టీ బి ఫాం పై ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరారు
- కడియంకు దమ్ము ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ పోటీ చేయాలి
- రాజయ్య చేస్తున్న పాదయాత్రను మాజీ ఎమ్మెల్యేలు వినయ్ భాస్కర్, నరేందర్ తో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా



### ఆదివాసీల, సంస్కృతి, ఆచారాలు దెబ్బతినకుండా

# గుడి నిర్మాణం

- యుద్ధ ప్రాతిపదికన గుడి నిర్మాణం పనులు
- అమ్మవార్ల చరిత్ర తెలిసేలా ఏర్పాట్లు
- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క

**తాడ్వాయి సెప్టెంబర్ 15మేజర్ న్యూస్ సూర్య:** వనదేవతలైన సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల ఆచారాలు దెబ్బ తినకుండా మేడారంలోని అమ్మవార్ల గద్దెలను సుందరంగా తీర్చిదిద్దుతామని, యుద్ధ ప్రాతిపదిక పై గుడి నిర్మాణ ఏర్పాట్లు చేసి భక్తులకు అందుబాటులో తేస్తామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కఅన్నారు. గిరిజనుల ఆచారాలు సాంప్రదాయాలు పూజార్ల అభిప్రాయం మేరకే నూతన గుడి నిర్మాణ ఏర్పాట్లు జరుగుతాయని ఆమె స్పష్టం చేశారు. సోమవారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారం లోని సమ్మక్క సారలమ్మ దేవాలయం ప్రాంగణం లో గిరిజన

మిగతా 2లో..

## మల్లార్ లో కరెంట్ కష్టాలు..!

- పది నిమిషాలకు ఓ సారి పవర్ కట్
- అల్లాడుతున్న ప్రజలు... రైతులు
- విద్యుత్ అధికారి నిర్లక్ష్యమే

ఈ దుస్థితికి కారణం..?



6 లో




## శివైక్యం

స్వస్తిశ్రీ విశ్వావసు నామ సం॥ర భాద్రపద శు॥ ఏకాదశి

తేది: 03-09-2025 బుధవారము రోజున సా॥7గం:35 ని॥లకు

నా ధర్మపత్ని

కీ॥శే॥ శ్రీమతి దేసు స్వర్ణ గారు

శివైక్యం చెందినారని తెలుపుటకు చింతిస్తున్నాము.

17-09-2025 బుధవారం రోజున చతుర్థ పురుషనివృత్తి, ప్రథమ మాసికము, మహాదాశీర్వచనములు, ఇష్టబంతి జరుపబడును. కావున తామెల్లరు విచ్చేసి, ఆమె ఆత్మకు శాంతి చేకూర్చగలరని ప్రార్థన.

కార్యస్థలం<br>గ్రా॥మం॥ గణపురం,<br>జి॥ జయశంకర్ భూపాలపల్లి.

సహపంక్తి భోజనం<br>తేది: 17-09-2025<br>మ॥గం॥ 12-30 ని॥ లకు

ఇట్లు:<br>భర్త : దేసు ప్రదీప్<br>కూతుళ్ళు : దేసు వర్ష, శరణ్య

కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు



## కడియం రాజీనామా చేయాలి

### ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా దాస్యం వినయ్ భాస్కర్



హనుమకొండ, సెప్టెంబర్ 15 ,మేజర్ న్యూస్ సూర్య: స్టేషన్గన్పూర్ నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తున్న తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్పూర్ మాజీ శాసనసభ్యులు తాటికొండ రాజయ్యని సోమవారం హనుమకొండ లోని వారి ఇంటి వద్ద అక్రమ హౌస్ అరెస్ట్ చేసిన నేపథ్యంలో ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ తాటికొండ రాజయ్య ఇంటికి వెళ్లి కలిశారు. బీఆర్ఎస్ పార్టీ, కారు గుర్తు పై గెలిచిన కడియం శ్రీహరి పార్టీ మారడం ఏ విలువలకు నిదర్శనమని ప్రశ్నించారు. సిగ్గు శరం ఉంటే కడియం శ్రీహరి రాజీనామా చేసి మళ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని డిమాండ్ చేశారు. కేవలం కడియం శ్రీహరి రాజకీయ పబ్బం గడుపుకునేందుకే పార్టీ మారాడని, నీతి వాక్యాలు వల్లించే కడియం శ్రీహరి అవినీతి చక్రవర్తి అని ఆరోపించారు. బిడ్డ రాజకీయ భవిష్యత్తు కోసం అవకాశమిచ్చి ఆదరించిన కేసీఆర్ కు బీఆర్ఎస్ పార్టీకి వెన్నుపోటు పొడిచారని విమర్శించారు . కడియం శ్రీహరి ఏ పార్టీలో ఉన్నారన్న విషయంపై ఆయన మాట్లాడుతున్న తీరు ఊసరవెల్లిని మించుతోందని అన్నారు. రాజన్న పాదయాత్రకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే హౌస్ అరెస్ట్ చేశారని అన్నారు. ఘన్పూర్ ప్రజలకు అన్నివేళలా రాజన్న టిఆర్ఎస్ పార్టీ అండగా ఉన్నాడని, అభివృద్ధికి వేల కోట్ల నిధులు కేటాయించారని తెలిపారు. ఉప ఎన్నికలు వస్తే స్టేషన్గన్పూర్ గడ్డపై గులాబీ జెండా ఖచ్చితంగా ఎగురుతుందని అన్నారు. కడియం శ్రీహరి బూటకపు ఎన్కౌంటర్లు చేసిన నరరూప రాక్షసుడు అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందని, ప్రజలు కేసీఆర్, బీఆర్ఎస్ పాలనను కోరుకుంటున్నారని అన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను ప్రజలు నిలదీస్తున్నారని అన్నారు.

## ఆదివాసీల, సంస్కృతి, ఆచారాలు దెబ్బతినకుండా

# గుడి నిర్మాణం



మొదటి పేజీ తరువాయి..

పూజారులు, ఆర్కిటిక్, దేవాదాయ అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. , ఎస్పీ డాక్టర్ శబరీష్ , పూజార్ల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు లతో కలిసి మంత్రి సమావేశం నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుందిన సమ్మక్క సారలమ్మ జాతరలో సేవ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని,గుడి ప్రాంగణాన్ని మార్పులు చేర్పులు చేయడంలో గత కొద్ది రోజులుగా పూజారులతో సమావేశం అవుతున్నామని అన్నారు. సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజు, గోవిందరాజు గోత్రాల ప్రకారం గుడి నిర్మాణ ఏర్పాట్లు జరుగుతాయని,దీనిపై గతంలోనే ముఖ్యమంత్రి సమక్షంలో సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఆ సందర్భంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంత డబ్బు ఖర్చయినా వెయ్యి సంవత్సరాలు పాటు నిలిచిపోయేలా నిర్మాణం ఏర్పాట్లు జరగాలని ఆదేశించారని,గుడి గొప్పతనంతో పాటు భక్తుల విశ్వాసం పెరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారని తెలిపారు. చిన్న గద్దెల మార్పిడి వలన అపచారం జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని ఆయా పూజారుల అభిప్రాయం మేరకే పనులతో కొనసాగుతాయని, గద్దెల ప్రాంతాన్ని 20 ఫీట్ల వెడల్పుతో 80 ఫీట్ల పొడుగుతో ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. సమ్మక్క సారలమ్మ పై అపారమైన నమ్మకం ఉన్న రేవంత్ రెడ్డి మా ప్రభుత్వం అధికారం రావడానికి పాదయాత్ర అమ్మవారి సన్నిధి నుండే ప్రారంభించారని, తల్లుల దీవెనల కోసం జాతరకు ముందు జాతర సమయంలో అమ్మవార్ల ఆశీస్సుల కోసం మేడారం రానున్నారని అన్నారు. రానున్న మేడారం మహా జాతర సందర్భంగా భక్తులు అవలీలంగా తల్లులు దర్శించుకోవడానికి ఏర్పాట్లు చేయబోతున్నామని, భక్తుల విశ్వాసం దెబ్బతినకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వనదేవతల చరిత్ర 7 వందల రూపాలను పూజారులు గుర్తించి ప్రతిపాదించారని, పరిశీలించి గుడి చుట్టూ ఏర్పాటు చేయ బోతున్నామని, నూతన గుడి నిర్మాణం భక్తులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. యజ్ఞం కంటే ఎక్కువగా నిర్మాణ పనులు చేపట్టడమే కాకుండా భక్తుల విశ్వాసం పెరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా పూజార్ల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు మాట్లాడుతూ గుడి నిర్మాణం చేస్తామని పాలకులు హామీ ఇవ్వడంతోనే తాము అనుమతి ఇస్తున్నామని, నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిర్మాణ పనులు పూర్తి చేయడానికి సహకరిస్తామని అన్నారు. నూతన గుడి నిర్మాణం ఏర్పాట్లపై పలు సంఘాల నాయకుల ఆరోపణలు చేయడం సమంజసం కాదని ఆయన అన్నారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,ఆర్డీవో వెంకటేష్, ఈ ఓ వీరస్వామి, ఉత్సవ కమిటీ చైర్మన్ లచ్చు పటేల్ గిరిజన పూజారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది కేసీఆర్ ప్రభుత్వమే

స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ సూర్య: స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది కేసీఆర్ ప్రభుత్వమేనని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని రఘునాథ్ పల్లి మండలంలోని కురుచపల్లి గ్రామంలో స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య చేపట్టిన రైతన్న పాదయాత్ర ను బిఆర్ఎస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్, వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నరేందర్ తో కలిసి జనగామ ఎమ్మెల్యే డాక్టర్. పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.





# ప్రజా పాలన వేడుకలు విస్తృత స్థాయిలో ఏర్పాటు చేయాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ సూర్య: జిల్లా కేంద్రంలో ఈనెల 17న నిర్వహించనున్న ప్రజాపాలన వేడుకలకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. అజాం జాహి గ్రౌండ్స్ లో నిర్మిస్తున్న కొత్త కలెక్టరేట్ (ఐడిఓసి) ప్రక్క ప్రదేశంలో నిర్వహించనున్న ఈ వేడుకలను పురస్కరించుకుని సోమవారం కలెక్టర్ కార్యాలయంలో, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, డీసీపీ





అంకిత్ కుమార్, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి లతో కలసి సంబంధిత శాఖల అధికారులతో ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని అన్నారు. ముఖ్య అతిథితో పాటు ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు వస్తున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షించాలని అన్నారు. వేదిక, సీటింగ్ ఏర్పాట్లు, షామియానా, బారికేడింగ్, శానిటేషన్, సాంస్కృతిక కార్యక్రమాలు, తదితర ఏర్పాట్ల గురించి సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. సమావేశంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారరాణి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతుల పరిష్కారం పై దృష్టి సారించండి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన కమిషనర్

### వివిధ విభాగాలకు సంబంధించి 99 ఫిర్యాదుల స్వీకరణ





వరంగల్ టౌన్, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి వినతుల పరిష్కారం పై దృష్టి సారించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్ (ప్రజావాణి) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ , పన్నుల అధికారి రామకృష్ణ, ఏ సి పిలు, ఈ ఈ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ పి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రంజిత్ రెడ్డి

స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్15,మేజర్ న్యూస్(సూర్య): నాగర్ కర్నూల్ జిల్లా ఎస్ పి గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఐ పి ఎస్ ను కాంగ్రెస్ పార్టీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ నాయకుడు పోలెపెల్లి రంజిత్ రెడ్డి,స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ యశ్వంత్ రెడ్డి నాగర్ కర్నూల్ లోని ఎస్ పి కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి,కేక్ కట్ చేయించి, పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.





## తెలంగాణ ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాటు చేయాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ,సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 22 నుంచి 28 వరకు జరగబోయే సార్వత్రిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు సోమవారం కలెక్టర్ తన ఛాంబర్లో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. జిల్లా కేంద్రంలోని మట్టేవాడ ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎస్సీకి సంబంధించి సెంటర్ ను, అలాగే ఇంటర్మీడియట్ పరీక్షల కోసం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నరేంద్రనగర్ సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం 9 నుండి 12 గంటల వరకు ఎస్ ఎస్ సి పరీక్షలు, మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5.30 గంటల వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించ బడుతాయని తెలిపారు. ఆయా పరీక్షల పూర్తి ఏర్పాట్లను డీఈవో పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. అధికారులందరు పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. పరీక్ష సెంటర్ల దగ్గర పూర్తి స్థాయి బందోబస్తు నిర్వహించాలని చెప్పారు. సమావేశంలో డి ఆర్ ఓ విజయలక్ష్మి, జిల్లా విద్యాధికారి రంగయ్య నాయుడు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్ సుమన్, అసిస్టెంట్ ఎక్జామ్ కంట్రోలర్ అరుణ, డీఎం హెచ్వో డాక్టర్ సాంబ శివరావు, పోస్టాఫీస్ సూపరింటెండెంట్, పోలీసు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే నాయిని

### అండర్ 23 అథ్లెటిక్స్ పోటీలకు ముఖ్యమంత్రిని ఆహ్వానించిన ఎమ్మెల్యే నాయిని



హనుమకొండ, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.అక్టోబర్ 16,17,18 తేదీలలో జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే 5 వ ఓపెన్ అండర్ 23 అథ్లెటిక్ చాంపియన్ షిప్ పోటీలకు ముఖ్య అతిథులుగా హాజరు కావాలని కోరారు.ఈ సందర్భంగా అథ్లెటిక్స్ కాంపిటీషన్ పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు శ్రీ వేం నరేందర్ రెడ్డి గారు,స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శ్రీ శివసేన రెడ్డి,రాష్ట్ర అథ్లెటిక్ చైర్మన్ శ్రీ ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,జిల్లా క్రీడా శాఖ అధికారి అశోక్ , జాయింట్ సెక్రటరీ సారంగం తదితరులు ఉన్నారు.



# విద్యార్థుల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తుంది

### దిక్సూచితోమెదడుకు పదును
### ప్రతీ విద్యార్థికి హెల్త్ కార్డు
### ఆరోగ్యంగా ఉంటేనే మంచి కెరీర్
### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్15,మేజర్ న్యూస్(సూర్య):ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి ఆరోగ్య రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తుందని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. దిక్సూచి కార్యచరణ లో భాగంగా జిల్లా లోని అన్ని సంక్షేమ హాస్టల్ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకై ప్రతి విద్యార్థికి వారి హెల్త్ ప్రొఫైల్ కార్డు అందజేసే కార్యక్రమాన్ని స్టేషన్ ఘనపూర్ డివిజన్ పరిధిలోని కేజీవీబీలోకలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ దిక్సూచిలో భాగంగా విద్యార్థుల ఆరోగ్యాన్ని పరిరక్షించి వారి ఉన్నత మైన విద్య కు బాటలు వేసేందుకు ఆరోగ్య పరీక్ష లు నిర్వహిస్తున్నట్టు తెలిపారు .8 అంశాలతో రూపొందించిన దిక్సూచి కార్యాచరణలో భాగంగా ఈరోజు అన్ని సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలను ప్రారంభించి ప్రతీ విద్యార్థి ఆరోగ్యానికి సంబందించిన పూర్తి వివరాలను హెల్త్ ప్రొఫైల్ కార్డు లో నమోదు చేయడం






జరుగుతుందన్నారు.జిల్లా లోని 39 వివిధ సంక్షేమ పాఠశాలలో ఉన్న 14993 మంది విద్యార్థులకు ఈ కార్డును అందజేసి ఆరోగ్య పరీక్ష లు నిర్వహించనున్నట్లు తెలిపారు.చదువు మీద దృష్టి పెట్టాలంటే విద్యార్థులు ముందుగా ఆరోగ్యంగా ఉండాలన్నారు. వారి ఆరోగ్యానికి సంబంధించిన ప్రతి అంశాన్ని పరీక్షించాలని ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించి.. వారు పూర్తిగా ఆరోగ్యంగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. క్రమ శిక్షణ, సమయపాలన, నైతిక విలువలు, నిజాయితీ, ప్రసంగాలు,డబ్బు వినియోగం, పొదుపు, వ్యాయామం, క్రీడలు, ఆరోగ్య సంరక్షణ, కళలు, డిజిటల్ అక్షరస్యత మొదలగు అంశాలలో ప్రతీ రోజూ 30 నిమిషాలు కేటాయించి ప్రత్యేకంగా దిక్సూచి అనే పిరియడ్ జరుగుతుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకై ఈ పరీక్ష లు నిర్వహిస్తున్నమన్నారు.అకాడమీక్ పుస్తకాల తో పాటు దిక్సూచి లో పొందుపరిచిన వివిధ అంశాల మీద విద్యార్థులు అవగాహన పెంచుకుంటే ప్రతీ రోజూ ఏదో ఒక చోట విద్యార్థులు ఎలా వ్యవహారించాలనే పరిజ్ఞానాన్ని సంపాదించుకుంటారన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా వైద్యధికారి మల్లిఖార్జున రావు,తహసిల్దార్ వెంకటేశ్వర్లు,ఎంఈవో కొమురయ్య, కాంప్లెక్స్ హెచ్ ఎం సంపత్ డిప్యూటీ డి ఎం హెచ్ వో డాక్టర్ సుద్గీర్,డీఐవో డా.స్వర్ణకుమారి,పీహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డా.ప్రణీత,డా.శరత్, డా.మౌనిక,డా. ఆంజనేయులు,డా.అజయ్ కుమార్,డా.రమ్య కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
### 2002 ఓటరు జాబితాను ప్రస్తుత జాబితా తో పోల్చాలి
### స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ 2002 పై
### జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన సీఈఓ

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్: స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ 2002 పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ జాబితాలో డూప్లికేట్ ఓట్లు, దొంగ ఓట్ల తొలగింపు కు 20 నుంచి 25 సంవత్సరాలకు ఒకసారి స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) చేయడం







జరుగుతుందని తెలిపారు. మన తెలంగాణ రాష్ట్రంలో 2002 లో ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటా తో కంపేర్ చేసుకోవాలని, ప్రతి బి.ఎల్.ఓ దగ్గర 2002 ఎస్.ఐ.ఆర్, 2025 ఎస్.ఎస్.ఆర్ హార్డ్ కాపీలు ఉండాలని, ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్ గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, ఆర్డిఓలు హనుమకొండ, పరకాల రాథోడ్ రమేష్, డాక్టర్ కె. నారాయణ సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## విద్య, వైద్యంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,సెప్టెంబర్ 15: విద్య, వైద్యంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ బయ్యారం మండలంలోని నామాలపాడు లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాటశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు.ఈ సందర్బంగా కలెక్టర్ పాటశాల యందు ,విద్యార్థుల కిచెన్ హాల్, డైనింగ్ హాల్, మ్యూజిక్ గది,తరగతి గదులను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడి బోధనాంశాల పై వారి యొక్క సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఉపాద్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే పద్దతిలో పాఠాలు బోదించాలని, షెడ్యూల్ ప్రకారం సిలబస్ ను పూర్తి చేసి పాట్యంశాలపై విద్యార్థుల యొక్క సామర్థ్యాలను తెలుసుకోవాలని, విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని అన్నారు. మెనూ ప్రకారం పరిశుభ్రమమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని అన్నారు. పాటశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ఇట్టి తనిఖీలలో కలెక్టర్ వెంట ఈ.ఎం.ఆర్.ఎస్ ప్రిన్సిపాల్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆర్.ఎం.ఓ జగదీశ్వర్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ సంపత్ రావు



ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 15 (మేజర్ న్యూస్): సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో అదనపు కలెక్టర్ సంపత్ రావు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో మొత్తం 71 దరఖాస్తులు రాగా, అందులో 26 రెవెన్యూ, 6ఇందిరమ్మ ఇండ్లు కోసం, 7 పెన్షన్, 6 ఉద్యోగం, 26 ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంపత్ రావు మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

### స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ 2002 పై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన సీఈఓ

వరంగల్, సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ సూర్య: స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ 2002 పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ జాబితాలో డూప్లికేట్ ఓట్లు, దొంగ ఓట్ల తొలగింపు కు 20 నుంచి 25 సంవత్సరాలకు ఒకసారి స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) చేయడం జరుగుతుందని తెలిపారు. మన తెలంగాణ రాష్ట్రంలో 2002 లో ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని







అన్నారు.ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని తెలిపారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటా తో కంపేర్ చేసుకోవాలని, ప్రతి బి.ఎల్.ఓ దగ్గర 2002 ఎస్.ఐ.ఆర్, 2025 ఎస్.ఎస్.ఆర్ హార్డ్ కాపీలు ఉండాలని, ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్ గా సమావేశాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. సమావేశంలో జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వేశ్వరయ్య సేవలను ఇంజనీరింగ్ అధికారులు ఆదర్శంగా తీసుకోవాలి

### ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో ఇంజనీర్ల పాత్ర ప్రత్యేకం

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





వరంగల్, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్లో ఇంజనీర్ల పాత్ర ప్రత్యేకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ప్రభుత్వ ఇంజనీరింగ్ శాఖల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో భారత రత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన ఇంజనీరింగ్ డే కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రాజెక్టుల నిర్మా ణం, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల్లో ఇంజనీర్ల కృషి ఎనలేనిదన్నారు. మోక్షగుండం విశ్వేశ్వర య్య జీవితాన్ని, ఆశయాలను, చేసిన సేవలను, ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. విశ్వేశ్వరయ్య సేవలను ఇంజనీరింగ్ అధికారులు ఆదర్శంగా తీసుకొని జిల్లా అభివృద్ధికి పాటుపడాలని కలెక్టర్ సూచించారు. అనంతరం మోక్షగుండం జయంతి సందర్భంగా విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హాల్లో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రారంభించి రక్తదాతలకు ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈవి శ్రీనివాసరావు, టిజిఓ స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్మోహన్ రావు, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి ఇజ్జగిరి, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## అక్టోబర్ 4న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సర్వసభ్య సమావేశం

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15,మేజర్ న్యూస్ (సూర్య): జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సర్వసభ్య సమావేశం అక్టోబర్ 4 శనివారం ఉదయం 10.30 గంటలకు జరుగుతుందని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మహబూబాబాద్ పట్టణంలోని కొత్త బజార్ లోని లయన్స్ భవన్ లో సమావేశం నిర్వహిస్తామన్నారు. జిల్లాకు సంబంధించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గం, ఎజెండా లోని పలు అంశాలపై చర్చించడం జరుగుతుందని ఈ సందర్బంగా కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమానికి రెడ్ క్రాస్ సభ్యులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులకు సత్వర పరిష్కారం చూపాలి



భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్: ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దరఖాస్తుదారుల సమస్యలు నేరుగా అడిగి తెలుసుకుని 70 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరిష్కారంలో జాప్యం చేయొద్దని సంబంధిత శాఖాధికారులు సమస్య పరిష్కారానికి కృషి చేయాలని దరఖాస్తులను ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ప్రతి దరఖాస్తు పరిష్కార స్వభావాన్ని పిర్యాదుదారునికి తెలియ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా కొరత రాకుండా చర్యలు చేపట్టాలి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ సూర్య: రైతులకు యూరియా కొరత రాకుండా చర్యలు చేపట్టాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను కోరారు సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ను కలిసిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పరకాల నియోజకవర్గ పరిధిలో రైతులకు యూరియా సరఫరా చేసిన తీరు, సాగుకు సరిపడ యూరియా అందుతున్న తీరుపై సమీక్షించారు.ఈ సందర్భంగా పరకాల నియోజకవర్గం లో రైతు సాగుకు రైతులకు సరిపడా యూరియా అందేలా, రైతులకు యూరియా కొరత రాకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అధికారులు అప్రమత్తంగా ఉండేలా ఆదేశాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ను ఎమ్మెల్యే కోరారు.



## పెన్షన్స్ పెంచాలని కాటారం

## తహసిల్దార్ కార్యాలయం ముట్టడి


కాటారం, సెప్టెంబర్ 15, మేజర్ సూర్య న్యూస్: అన్ని రకాల పింఛన్లను పెంచుతామన్న సీఎం రేవంత్ రెడ్డి హామీని వెంటనే నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్, విహెచ్ పిఎస్ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి. తహసిల్దార్ నాగరాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వికలాంగుల పెన్షన్ పెంచాలని, కొత్త పెన్షన్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు గోగు రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్, ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు చిట్యాల సమ్మయ్య మాదిగ, జంగిలి శ్రీనివాస్, మంతెన రాకేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మల్హర్ లో కరెంట్ కష్టాలు..!

### పది నిమిషాలకు ఓ సారి పవర్ కట్

### అల్లాడుతున్న ప్రజలు... రైతులు

### విద్యుత్ అధికారి నిర్లక్ష్యమే ఈ దుస్థితికి కారణం..?



మల్హర్, సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ సూర్య : మండలంలో వేలాపాల లేకుండా ముందస్తుగా సమాచారం ఇవ్వకుండా చేసే అప్రకటిత విద్యుత్ కోతలతో మండల ప్రజలు అల్లాడుతున్నారు. మండల కేంద్రమైన తాడిచర్ల తో పాటు మల్లారం, కొయ్యూరు, పెద్దతూండ్ల, వల్లెంకుంట రుద్రారం, ఎడ్లపల్లి తదితర గ్రామాల్లో కరెంట్ ఎప్పుడు కరెంట్ పోతుందో, ఎప్పుడు వస్తుందో తెలియక ప్రజలు పగలు, రాత్రి తేడా లేకుండా నానా ఇబ్బందులు పడుతున్నారు. పొద్దంతా ఎండ వేడిమికి ఉక్కపోత వల్ల చిన్న పిల్లలు, వృద్ధులు, పలు వ్యాధుల బారిన పడిన రోగులు తట్టుకోలేక పోతుండగా సాయంత్రం వేళ కరెంట్ పది నిమిషాలకు ఓ సారి కోతలు విదిస్తుండగ వారానికి మూడు నాలుగు రోజులు అర్ధ రాత్రులు గంటల తరబడి కరెంట్ కట్ చేయడం తో వర్షాకాలం దోమల స్త్వర విహారం చేస్తున్నాయి. దీంతో విష జ్వరాలు విజృంభిస్తున్నయి. గతంలో ఎన్నడూ ఇంతగా విద్యుత్ కోతలు లేవని ప్రస్తుతం మండలంలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యమో లేక ఉన్నతాధికారుల ఆదేశాలో ఏమో కానీ పది నిమిషాలు వ్యవధిలో నాలుగు సార్లు కట్ అవుతుందని తాడిచెర్ల ప్రజలు ఆరోపిస్తున్నారు. విద్యుత్ శాఖ ఏఈ విధుల నిర్వహణ పట్ల నిర్లక్ష్యమే కారణం కావచ్చునని పలు వార్డుల్లోని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఈ విషయం పై పరువురు ప్రజలు స్థానిక విద్యుత్ అధికారులను ఆడగగా మరమ్మతులు చేస్తున్నామని తెలపడం గమనార్హం. ఇలా ముందస్తుగా సమాచారం ఇవ్వని కోతలతో జనం అల్లాడుతున్నారు. ఓ వైపు జిల్లా ఉన్నతాధికారులు వర్షాకాలం సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేందుకు నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ విద్యుత్ అధికారులు మాత్రం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అప్రకటిత విద్యుత్ కోతలు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## బోనస్ డబ్బుల కోసం

# రోడ్డెక్కిన అన్నదాతలు



### యాసంగి సన్నధాన్యం బోనస్ డబ్బులు చెల్లించాలని డిమాండ్

### రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో

### జాతీయ రహదారిపై రాస్తారోకో ర్యాలీ

ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 15 (మేజర్ న్యూస్): ప్రభుత్వం సన్న ధాన్యం కొనుగోలు చేసి సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు బోనస్ డబ్బులు చెల్లించలేదంటూ రైసంగం ఆధ్వర్యంలో రైతులు జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టారు. ములుగు జిల్లాలోని యాసంగి సన్నధాన్యం బోనస్ డబ్బులు సుమారు. 33 వేల 786 క్వింటాల డబ్బులు చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం నుండి జాతీయ రహదారి 163 స్థానిక మసీద్ సెంటర్లో ప్లే కార్డులు ప్రదర్శిస్తూ రాస్తారోకో చేయడం జరిగింది. ఈ రాస్తారోకోని ఉద్దేశించి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజాద్ పాషా మాట్లాడుతూ ములుగు జిల్లాలోని యాసంగి సన్నధాన్యం ఆయా ప్రభుత్వ సెంటర్లో అమ్మి నాలుగు నెలలు పూర్తయిన నేటి వరకు ఆయా రైతులకు సన్నధాన్యం బోనస్ డబ్బులు చెల్లించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. సుమారు 33 వేల క్వింటాల సన్నధాన్యం బోనస్ డబ్బులు ప్రభుత్వం వెంటనే చెల్లించి రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేసినారు. రైతుల దగ్గర పెట్టుబడికి డబ్బులు లేక ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల చుట్టూ తిరుగుతూ అప్పుల పాలవుతున్నారని, కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం యూరియాను రైతులకు సకాలంలో అందించి ఆదుకోవాలని అన్నారు.



రైతులకు సన్నధాన్యం బోనస్ డబ్బులు, యూరియా, బ్యాంకులు రుణాలు సకాలంలో అందించి వ్యవసాయ రంగాన్ని కాపాడాలని అన్నారు. లేనిచో ములుగు జిల్లా రైతాంగమును సమీకరించి ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించడం జరిగింది. ఈ ర్యాలీ రాస్తారోకో కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు భానోత్ నారాయణ సింగ్, జీవన్ రెడ్డి, మంకిడి కృష్ణయ్య, తిరుపతి రెడ్డి, ఈసం మహేందర్, జార యాకయ్య, నాగరాజు, ఎండి అబ్దుల్ నబి, పావురాల బిక్షపతి, వాసం రమేష్, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు ఇంజన్ కొమురయ్య, తయ్యారులు పాల్గొన్నారు.

# పెన్షన్లు పెంచకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తాం

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ

### మల్హర్ తహసీల్దార్ కార్యాలయం ముట్టడి

మల్హర్,సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ సూర్య :వికలాంగులు, వృద్ధులు, వితంతు, వికపింఛన్లను పెంచుతామన్న సీఎం రేవంత్ రెడ్డి హామీని వెంటనే నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు, జిల్లా ప్రదాన కార్యదర్శి కేసారపు నరేష్ మాదిగ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రమైన తాడిచెర్ల లోని మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి పెన్షన్ల పెంపు కై తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమైందన్నారు.రెండు వేల పెన్షన్ 4 వేలు అదే విధంగా 4వేల పెన్షన్ 6కి, నరాల బలహీనత కలిగిన వారికి 15000 పెన్షన్ పెంచి ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఆమె ఇచ్చి 22 నెలలు గడుసస్తున్నా ఇప్పటివరకు పెంచిన దాఖలాలు లేవన్నారు. పెన్షన్స్ పెంచకుంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వి. హెచ్.పి.ఎస్ మండల అధ్యక్షులు కన్నవేని లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంథని సమ్మయ్య, ఎమ్మెస్పీ మండల ప్రధాన కార్యదర్శి కన్నూరి సారయ్య, వికలాంగుల హక్కుల పోరాట సమితి తాడిచర్ల గ్రామ శాఖ అధ్యక్షులు రాగం విజయకుమార్, ఎమ్మెఎస్ఎఫ్ మల్హర్ మండల



అధ్యక్షులు ఇందారపు సిద్దు, ఎమ్మార్పీఎస్ తాడిచెర్ల గ్రామ అధ్యక్షులు ఖమ్మంపల్లి సందీప్, నాయకులు నారమల్ల నవీన్, జంగం పోచయ్య, మంథని మధుకర్,విహెచ్. పి.ఎస్ నాయకులుఎడ్ల సారక్క, సాంగు ఐలన్న తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బకాయిలను చెల్లించాలి

### ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బోళ్ల అజయ్

వర్ధన్నపేట సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ ల బకాయిలను తక్షణమే చెల్లించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బోళ్ల అజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా వర్ధన్నపేట శాఖ ఆధ్వర్యంలో పెండింగులో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు చెల్లించాలనీ సోమవారం వర్ధన్నపేటలో రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేశారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఏబీవీపీ విద్యార్థి నాయకులను





అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించి ఎమ్మార్వో దగ్గర బైండోవర్ చేసి వదిలేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బోళ్ల అజయ్ మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారిన విద్యార్థుల జీవితాలు మారడం లేదని, రాష్ట్రంలో గత నాలుగేళ్లుగా రూ.8600 కోట్ల పెండింగ్ బకాయిలు ఉన్నాయని, రాష్ట్రవ్యాప్తంగా వాటిని చెల్లించకపోవడంతో ప్రైవేట్ కళాశాలలో చదివే పేద మధ్య తరగతి విద్యార్థులకు చదువు దూరమవుతుందని మండి పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే స్కాలర్షిప్ బిక్ష కాదని అది మా విద్యార్థుల హక్కు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యావేతిరేక విధానాలను మానుకోవాలని, విద్యార్థులను చిన్న చూపు చూస్తుంది అని , సంక్షేమ పథకాలకు డబ్బులు వస్తున్నాయి కానీ విద్యార్థులకు ఇవ్వాల్సిన బకాయిలను మాత్రం చెల్లించడం లేదు అని, రాష్ట్ర ప్రభుత్వం విద్యను నిర్వీర్యం చేస్తుంది అని మండి పడ్డారు. విద్యార్థుల జీవితాలు ఆతలకుతలం అవుతున్న ముఖ్యమంత్రి చోద్యం చూస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలను చెల్లించాలని కోరారు. లేదంటే రాబోయే రోజులలో ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవిపి వర్ధన్నపేట నగర కార్యదర్శి చిక్కొండ.వినయ్, ఏబీవీపీ కార్యకర్తలు, మనోజు, ప్రశాంత్. కార్తీక్, వెంకటేష్, శ్రీకాంత్. బిట్టు, శివ. కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాటికొండ రాజయ్య ఖబర్దార్ తప్పుడు వాఖ్యలు వెనకి తీసుకొని

# బహిరంగ క్షమాపణ చెప్పాలి

### రాజయ్య చిత్రపోటానికి పిండ ప్రధానం

జఫర్ గడ్, సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ సూర్య: స్టేషన్గన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై అనుచిత వ్యాఖ్యలు వెంటనే వెనకకు తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పకపోతే డాక్టర్ రాజయ్యను గ్రామాల్లో తిరగనిచ్చే ప్రసక్తే లేదని జఫర్గడ్ మండల మాజీ దళిత ప్రజా ప్రతినిధులు హెచ్చరించారు సోమవారం మండల కేంద్రంలో మాజీ దళిత ప్రజాప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యకు పిండ ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రదపాక సుదర్శన్ . ఇల్లందల శ్రీనివాస్. మరదలు ప్రభాకర్ ఎడ్ల వెంకటస్వామి. నర్సింగం అశోక్ డానియల్ మాట్లాడుతూ రెండు రోజులు క్రితం మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మాట్లాడుతూ శాసనసభ్యులు కడియం శ్రీహరి మీద ఇష్టం వచ్చిన వ్యాఖ్యలు చేయడంసరికాదన్నారు. గతం లో కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొంది నువ్వు ఆనాటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి కి అమ్ముడుపోయి పోయి కోట్ల రూపాయలు తీసుకుంది నిజం కాదా ప్రశ్నించారు కేవలం నిను ఈ నియోజకవర్గం నికి ఎవరో ఒకరు ఉండాలి బిఆర్ఎస్ నాయకత్వం నిన్ను కాపలా కుక్కల వాడుకుంటున్నారు నియోజకవర్గం లో చేసున్న అభివృద్ధి 1000 కోట్ల అభివృద్ధి పనులు చూసి ప్రజలు సంతోష పడుతుంటే





ఓరువలేక నువ్వు ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు చేయకపోగా నా ఉనికి ఎక్కడ పోతుంది అని భయపడుతూ అనూచిత వాక్యాలు చేస్తే నిన్ను గ్రామాలలో కాంగ్రెస్ కార్యకర్తలు నిన్ను గ్రామాల్లో రానివ్వరని అన్నారు అలాగే నువ్వు చేసిన వ్యక్తిగత ఆరోపణలుకు నియోజకవర్గం ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు . నీ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి మొదట్లో ఎమ్మార్పీఎస్ లో చేరితే అప్పుడు ఆ పార్టీ నుండి మందకృష్ణ మాదిగ నిన్ను సస్పెండ్ చేసింది నిజం కాదా అని అంతే కాకుండా తెలంగాణ ఏర్పడిన తర్వాత మొదటి ఉప ముఖ్యమంత్రి పదవి ఇస్తే ఉపముఖ్యమంత్రి పదవిని తొలగించింది నిజం కాదా అని ఎందుకోసం తొలగించారో నీకు తెలియదా అని ప్రశ్నించారు దళితుల్ని ఏ ఒక్కరినైనా అభివృద్ధి పరిచావ కమిషన్ల కక్కుర్తి పడి ఏ పదవి ఇచ్చిన పైసలు తీసుకున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు ఇప్పటికైనా చౌకబారు విమర్శలు మానుకోవాలని దీని యెడల దళితులచే తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లు బిక్షపతి రాజు. నాయకులు. రాజేష్ నాయక్ మోహన్ రావు కృష్ణమూర్తి. రాజేందర్ . మొగిలిమార్కెట్ డైరెక్టర్ బాబు సురేష్. కుల్ల రాజు సారంగా పాల్గొన్నారు

## ఎంపీ ఓ ధనలక్ష్మి కి డిఎల్పిఓగా పదోన్నతి



వర్ధన్నపేట సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ సూర్య: వర్ధన్నపేట మండల పంచాయతీ అధికారి అంకం ధనలక్ష్మికి డివిజనల్ పంచాయతీ అధికారిగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. జగిత్యాల జిల్లా కోరుట్ల డివిజన్లో బాధ్యతలు చేపట్టాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలో పనిచేస్తున్న మరో ఆరుగురు ఎంపీవోలకు సైతం డి ఎల్ పి ఓ గా పదోన్నతి కల్పిస్తూ వారిని బదిలీ చేసినట్లు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ స్రీజన్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆమె తెలిపారు.

## పశువులకు లంపి స్కిన్ డిసీజ్ టీకాలు



కాటారం, సెప్టెంబర్ 15, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం గుమ్మాలపల్లి గ్రామంలో పశువులకు లంపి స్కిన్ డిసీజ్ టీకాలు సోమ వారం ఉదయం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధి కారి డాక్టర్ జి. రమేష్ మాట్లాడుతూ లంపి స్కిన్ డిసీస్ అనే వ్యాధి క్యాప్రిపాక్స్ వైరస్ వల్ల వచ్చే ఒక వైరల్ వ్యాధి అని, ఈ వ్యాధి అన్ని వయసుల ఆవు, గేదెల్లో కనిపిస్తుందన్నారు. జోరీగలు, దోమలు, ఈగలు, పిడుదులు లాంటి రక్తాన్ని పీల్చే పురుగులు కుట్టడం ద్వారా ఒక పశువు నుంచి మరో పశువుకు ఈ వ్యాధి సోకుతుందన్నారు. వర్షాకాలంలో వ్యాధి వ్యాప్తి ఎక్కువగా వుంటుందన్నారు. వ్యాధి సోకిన పశువులలో 105 డిగ్రీల జ్వరం ఉంటుం దన్నారు. కళ్ళ నుంచి నీరు కారడం, ముక్కు నుంచి స్రావాలు, నోటి నుంచి చొంగ కారుతుంది. వ్యాధి తీవ్రంగా సోకిన పశువు శరీరంపై కణతలు, బొడిపెలు ఏర్పడతాయన్నారు. వీటి ప్రభావం 7 నుంచి 12 రోజుల వరకూ ఉంటుందన్నారు. బొడిపెలు పగిలి చర్మం మీద గాయాలు ఏర్పడతా యాన్నరు. వ్యాధి సోకిన పశువులు నీరసించి మేత, నీరు తీసుకోవని తెలిపారు. పాల ఉత్పత్తి గణనీయంగా పడిపోతుంది,తక్షణమే వైద్యం అందించకపోతే పశువు మరణించే అవకాశం ఉందన్నారు. వ్యాధి లక్షణాలున్న పశువులను వేరుచేసి పశువైద్యుడి పర్యవేక్షణలో చికిత్సను అందించాలని రైతులకు సూచించారు, ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయకులు తుంగల రాజశేఖర తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా సమ్మయ్య



వర్ధన్నపేట సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ సూర్య: వర్ధన్నపేట మున్సిపాలిటీ నూతన కమీషనర్ (ఇంచార్జ్) గా ఎస్. సమ్మయ్య సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో కమిషనర్ గా ఉన్న సుధీర్ బాబు బదిలీలో హైదరాబాద్ సచివాలయంలో సెక్షన్ ఆఫీసర్ గా పదోన్నతి రావడంతో వెళ్ళిపోయారు. దీంతో వరంగల్ నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ గా పని చేస్తున్న సమ్మయ్యను అదనంగా ఈ బాధ్యతలను అప్పగిస్తూ తెలంగాణ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్ టి. కె. శ్రీదేవి ఉత్తర్వులు జారీ చేశారు.

# బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలి



### ఈ నెల 21న చారిత్రక వేయి స్తంభాల దేవాలయం వద్ద బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకలు

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లపై సమన్వయ సమావేశం

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్: బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తిచేయాలని హనుమ కొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఉన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు లో వివిధ శాఖల అధికారులు, వేద పండితులతో బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో చేయాల్సిన బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్ల పై దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామల సునీత, పద్మాక్షి, వెయ్యి స్తంభాల దేవాలయాల ప్రధానార్చకులు శంకర శాస్త్రి, గంగు ఉపేంద్ర శర్మ, పోలీస్ శాఖ నుండి హనుమకొండ ఏసిపి నరసింహారావు,



వైద్య ఆరోగ్యశాఖ నుండి డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, విద్యుత్ శాఖ నుండి ఎస్ఈ మధుసూదన్, ఆర్ అండ్ బి శాఖ నుండి ఈఈ సురేష్ బాబు తమ తమ శాఖల తరపున చేసే ఏర్పాట్లను వివరించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం అవుతున్నాయని, అదే రోజున జిల్లాలోని చారిత్రక వెయ్యి స్తంభాల దేవాలయం వద్ద ఘనంగా బతుకమ్మ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందన్నారు. బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లలో ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేయాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగ్గా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మహిళలు అధిక సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొంటారు కాబట్టి ఎక్కువ సంఖ్యలో మహిళా పోలీసులను బందోబస్తుకు కేటాయించాలని తెలిపారు. అదేవిధంగా తాగునీరు అందుబాటులో ఉండే విధంగా మున్సిపల్ అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామాలలో కూడా బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు జరగనున్న ఆలయాల వద్ద ప్రశాంతంగా సాగే విధంగా అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. సౌండ్ సిస్టం, టెంపరరీ టాయిలెట్స్, బ్యారికేడింగ్, తాగునీరు, పారిశుధ్య నిర్వహణ, తదితర ఏర్పాట్లను చేస్తామన్నారు. సమావేశంలో హనుమకొండ జిల్లా అదన కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వై.వి. గణేష్, డిఆర్డిఓ మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్,డాక్టర్ నారాయణ, వివిధ శాఖల అధికారులు, వేద పండితులు పాల్గొన్నారు.

## బతుకమ్మ, సద్దుల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించాలి



### అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి

### పట్టణాలు మండలాలు గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దాలి

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్: ఈ నెల 21 నుండి ప్రారంభమయ్యే బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో బతుకమ్మ సంబురాలు, దసరా ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలసి రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగ రాష్ట్ర ప్రజల సాంప్రదాయ, సంస్కృతికి ప్రతీక అని, పూల పండుగ అని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 9 రోజులు జరుగనున్న నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా మహిళలు వివిధ రకాల పూలతో బతుకమ్మలు తయారు చేసి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తారని, బతుకమ్మలు ఆడిన అనంతరం చెరువుల్లో నిమజ్జనం చేస్తారని గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీ పరిధిలో బతుకమ్మ ఘాట్లు గుర్తించి విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అన్ని శాఖల ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రహదారులు, వీధి లైటింగ్, తాగునీరు, పరిశుభ్రత, భద్రతా చర్యలు, వైద్య సేవలు వంటి అన్ని సౌకర్యాలను ముందుగానే సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొనే ఈ వేడుకల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. ముఖ్యంగా అన్ని గ్రామాల్లో, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లోని ముఖ్యమైన కూడళ్లను అందంగా తీర్చిదిద్దాలని సూచించారు. గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ సెక్రటరీలు స్పెషల్ డ్రైవ్ చేపట్టి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, వీధులలో, ప్రధాన కూడళ్లలో వీధిలైట్ల వెలిగేలా చూడాలని తెలిపారు. దసరా ఉత్సవాల ముగింపు రోజైన అక్టోబర్ 2న జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేడ్కర్ క్రీడా మైదానంలో జరిగే వేడుకలకు సాంస్కృతిక సారథి కళాకారులచే కళాజాత నిర్వహించాలని డిపిఆర్వో ను ఆదేశించారు. అలాగే విద్యుత్, మంచినీటి సరఫరా, పారిశుధ్యం, భద్రత, ఆరోగ్య కేంద్రాలు, అగ్నిమాపక, ట్రాఫిక్ నియంత్రణ, ఫుడ్ కోర్ట్ ఏర్పాటు వంటి అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసులకు సూచించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రజలు దసరా ఉత్సవాలను ఘనంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తిచేయాలని సూచించారు. అక్టోబర్ 2వ తేదీన దసరా ముగింపు వేడుకలకు డా బిఆర్ అంబేడ్కర్ మైదానంలో నిర్వహించడం జరుగు తుందని, వీక్షించేందుకు వచ్చే ప్రజలకు కుర్చీలు ఏర్పాటు చేయాలని సింగరేణి అధికారులకు సూచించారు. ఉత్సవాలు అందరికీ ఆనందాన్ని పంచేలా విజయవంతంగా నిర్వహించడమే మనందరి లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. బతుకమ్మ నిమజ్జన ప్రాంతాలను గుర్తించి రక్షణ ఏర్పాట్లు చేయాలని మున్సిపల్, పంచాయతి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఎఎస్పీ నరేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సింగరేణి ఎస్ ఓ టు జిఎం కవీంద్ర తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ సూర్య : ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు సమర్పించిన వినతులను కలెక్టర్ స్వయంగా స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా శాఖల అధికారులకు అందజేశారు. నేటి ప్రజావాణి కార్యక్రమానికి 166 ఫిర్యాదులు రాగా, అధికంగా రెవెన్యూ సమస్యలు 72, జిడబ్ల్యూ ఎంసీ 20, గృహ నిర్మాణ శాఖ 11, విద్యా శాఖ 9, డిఆర్డీఓ 7, ఇతర శాఖలకు సంబంధించిన 47 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటవెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్లో ఉంచకుండా ఎప్పటికప్పుడు మానవీయ కోణంలో పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదుదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఎఓ అనురాధ, డిఎం హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### విద్యా రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

### గణపురం ఉన్నత పాఠశాలను సెమీ రెసిడెన్షియల్ పాఠశాలగా తీర్చిదిద్దుతా

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### ఉన్నత పాఠశాల విద్యార్థులకు టీషర్టులు పంపిణీ



గణపురం రూరల్ సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమనిరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రోత్సహిస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం గణపురం ఉన్నత పాఠశాలలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య సహకారంతో టీ-షర్టుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని 80 మంది విద్యార్థులుకు టీ షర్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తోందని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి అనేక కార్యక్రమాలను చేపడుతోందన్నారు. ఈ పాఠశాల గతంలో నా విద్యా జీవనానికి స్ఫూర్తిగా నిలిచిందని, ఈ పాఠశాలను జిల్లాలో ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దేందుకు నా వంతు కృషి చేస్తానని రానున్న రోజుల్లో సెమీ-రెసిడెన్షియల్ స్కూల్గా రూపొందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పడిపోయిందని, విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు గ్రామస్థులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మెన్ కిష్టయ్య ఈ దాతృత్వ చర్య










సమాజంలోని ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని, ఉత్సాహాన్ని నింపుతాయని పేర్కొన్నారు. విద్యార్థులకు స్ఫూర్తినిచ్చే ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరింతగా కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం కళా ఉత్సవంలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన జగదీశ్వర్ అనే విద్యార్థికి రూ. 3వేల ఆర్థిక సాయాన్ని అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం దేసు సతీష్ కుమార్, ఎంపీపీఎస్ హెచ్ఎం దూలం కుమారస్వామి, గౌడ్ భూపాలపల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, పీఏసీఎస్ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, నాయకులు మోటపోతుల శివశంకర్ గౌడ్, విడిదినేని అశోక్, వడ్లకొండ నారాయణ గౌడ్, ముత్యాల రాజయ్య, మార్నేని ఉపేందర్ రావు, మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

రాయపర్తి,సెప్టెంబర్ 15(మేజర్ న్యూస్ సూర్య): ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కోరారు వరంగల్ నుండి మండలంలోని సూర్య తండా, ఏ కే తండా ల మీదుగా అన్నారం వెళ్లేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని సోమవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తో కలిసి ఆర్టీసీ బస్ సర్వీస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారికి సూర్య తండా, ఏ కే తండాల ప్రజలు పెద్దఎత్తున డీజే పాటలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రవాణా సౌకర్యం తో తండా వాసుల కళ సాకారం అయిందని అన్నారు.మహిళలు,విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపారులకు ప్రతి ఒక్కరికీ ఈ కొత్త బస్సు సర్వీస్ ప్రయోజనం చేకూరుస్తుందని అన్నారు.తండాల అభివృద్ధి కి కృషి చేస్తానని అన్నారు.ఎన్నో ఏళ్లుగా బస్ సౌకర్యానికి నోచుకోని తండాలకు బస్సు సర్వీస్ మొదలు కావడంతో తండవాసులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుదీర్ రెడ్డి, వర్ధన్నపేట మార్కెట్



కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్, మాచర్ల ప్రభాకర్,ఆకుల సురేందర్ రావు, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, పెండ్లి మహేందర్ రెడ్డి, ఏసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మంద యాకుబ్ రెడ్డి వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ధర్మారంలో పొదుపు సంఘం ఏర్పాటు

గీసుగొండ సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య): గ్రేటర్ వరంగల్ నగరం 16వ డివిజన్ ధర్మారంలో శ్రీ లక్ష్మీగణపతి పొదుపు(పరపతి)సంఘంను సోమవారం ఏర్పాటు చేశారు.గత 30 ఏళ్ళ నుంచి గణపతి నవరాత్రి ఉత్సవాలను స్నేహాంజలి యూత్ అసోసియేషన్ వారు నిర్వహిస్తుండగా వారి ఆధ్వర్యంలో,ఒకే కాలనీకి చెందిన వంద మంది సంఘంలో సభ్యులుగా చేరారు.సంఘం ద్వారా పొదుపులను పెంచుకోవడంతో పాటు ప్రతీ ఏడాది గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని తీర్మానించారు.సంఘం కోశాధికారిగా గురిజాల లక్ష్మన్ నిర్వహిస్తుండగా పిట్టల రాజు, గురిజాల భరత్, సునీల్, పార్వతి ప్రసాద్, రాము, గట్టికొప్పుల సదానందం, పోలెబోయిన శ్రీనివాస్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# క్రీడలు శారీరక మానసిక దృఢత్వానికి నాంది



## కొత్తపల్లిగోరి ఎస్ఐ ఎస్.దివ్య, ఎంఈఓ రాజు

రేగొండ/కొత్తపల్లిగోరి, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ (సూర్య): క్రీడలు శారీరక, మానసిక దృఢత్వానికి నాంది అవుతాయని కొత్తపల్లిగోరి ఎస్ఐ ఎస్. దివ్య, ఎంఈఓ రాజు అన్నారు. 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల నుండి ప్రతిభావంతులైన క్రీడాకారుల ఎంపిక పోటీలు సోమవారం కొత్తపల్లిగోరి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ఐ దివ్య మాట్లాడుతూ.. క్రీడలు కేవలం పోటీలు మాత్రమే కాకుండా, శారీరక దృఢత్వం, మానసిక ధైర్యం, సమయపాలనకు నాంది అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తమ రోజువారీ జీవితంలో క్రీడలను భాగం చేసుకుంటే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఆమె అన్నారు. మండల కన్వీనర్, ఎంఈఓ రాజు మాట్లాడుతూ.. క్రీడలపై మమకారం ఉంటే విద్యార్థులు తప్పక ఉన్నత స్థాయికి చేరుకుంటారని తెలిపారు. క్రీడలు సమిష్టి కృషిని నేర్పుతాయని, ప్రతిభ చూపి రాష్ట్ర, జాతీయ స్థాయిలో విజయాలు సాధించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు మాధవి లత, డిసిఇబి సెక్రటరీ, జగ్గయ్యపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓంటేరు చంద్రశేఖర్, జిల్లా యువజన క్రీడల అధికారి రఘు, ఎస్జిఎఫ్ జిల్లా సెక్రటరీ జయపాల్, రేగొండ,కొత్తపల్లిగోరి ఆర్గనైజింగ్ సెక్రటరీలు విజిత, ప్రతాప్, పిఈటి అసోసియేషన్ జిల్లా సెక్రటరీ సురేష్, తంగళ్ళపల్లి కుమారస్వామి, పిఎస్ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, పిఈటిలు సుమన్, హేమలత, జ్యోతి, రాజు, ఇంద్రసేనలతో పాటు గ్రామానికి చెందిన యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ భూములు కబ్జా చేస్తున్నారు

### అన్యాక్రాంతం కాకుండా కాపాడండి

### గాంధీనగర్ రైస్ మిల్ లావాను పట్టా భూమిపై విచారణ జరపాలి

### తాసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన బి ఆర్ ఎస్ నాయకులు

గణపురం రూరల్ సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని చెల్పూర్ శివారులోని ప్రభుత్వ భూమిని అధికార పార్టీకి చెందిన కాంగ్రెస్ నాయకులు కబ్జా చేస్తున్నారని సోమవారం బి ఆర్ ఎస్ మండల శాఖ అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని తక్షణమే అధికారులు స్వాధీనచేసుకొవాలని చెల్పూర్ శివారులోని రామసముద్రం చెరువు, ప్రభుత్వ క్రీడా ప్రాంగణానికి ఆనుకొని ఉన్న చెల్పూర్ పెద్దాపూర్ ప్రధాన రహదారి వెంట ఉన్న సుమారు ఒక ఎకరం భూమిని చెల్పూర్ లో షాడో ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్న అధికార పార్టీ నాయకుడు, ఒక దళిత కుటుంబానికి చెందిన వ్యక్తిని కబ్జాలో భాగస్వామ్యున్ని చేసి తన పేరునే ఉందని ప్లాట్లు చేసి అమ్మడం జరుగుతుందని తెలిపారు .ఎలాంటి అనుమతులు లేకుండా ఇండ్ల నిర్మాణం కూడా జరుగుతుందని ఈ విషయమై కొంతమంది దళిత కుటుంబాలు 2025ఎప్రిల్ 21 లో జిల్లా కలెక్టర్, రాహుల్ శర్మ ఆర్డిఓ రవి కి పంచాయతీ కార్యదర్శి కి కూడా వినతి పత్రాలు అందజేశారని ఈ సందర్భంగా తెలిపారు.సంబందీత భూమిని పేదలకు పంచాలని విజ్ఞప్తి చేశారని తద్వారా రెవెన్యూ అధికారులు వచ్చి ఇది ప్రభుత్వ భూమని నిర్ధారణ చేసి అక్రమ





కట్టడాలను జెసిబి తో కూల్చే సమయంలో రెవెన్యూ అధికారులకు అధికార పార్టీ నాయకుల నుండి ఫోన్ రావడంతో తిరిగి వెనక్కి వెళ్లడం జరిగిందని మళ్లీ అక్కడ కొత్త కట్టడాలను నిర్మిస్తూ ప్రభుత్వ భూమిని ప్లాట్లుగా చేసి అమ్ముతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం జరుగుతుందని సుమారు రెండు మూడు కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని అధికారులు తక్షణమే తమ అధీనంలోకి తీసుకొని పేద ప్రజలకు లేదా ప్రజా అవసరాలకు వినియోగించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. అదేవిధంగా మండల కేంద్రం సమీపంలోని బురకాల గూడెం వద్ద రైస్ మిల్లు నిర్మించిన భూమిలో లావాను పట్టా భూమి ఉందని ఆ భూమిపై కూడా సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మూడు నాలుగు రోజుల్లో ఈ సమస్యను పరిష్కరిస్తామని మా దృష్టి కూడా రావడం జరిగిందని తెలిపారు అధికారులు అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు లోనై ఈ ప్రభుత్వ భూమిని షాడో ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్న వ్యక్తికి అప్పగించాలని చూస్తే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, చెల్పూర్ మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, గణపురం మాజీ సర్పంచ్ కట్ల ప్రశాంతి శంకరయ్య, కర్కపల్లి మాజీ సర్పంచ్ పెంచాల రవీందర్,నాయకులు బైరాగాని కుమారస్వామి గౌడ్, దాసరి రవీందర్, పిన్నింటి శ్రీనివాసరావు, పల్లె బోయిన సదయ్య ,గాజర్ల చింటూ గౌడ్,హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.



## కడుపునొప్పి బాధ తట్టుకోలేక బావిలో పడి వృద్ధురాలు మృతి



వెంకటాపురంనూగూరు సెప్టెంబర్ 15 సూర్యా మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని నేలారిపేట గ్రామానికి చెందిన మృతురాలైన సంగం సమ్మక్క, వయస్సు: 60 సం,,లు, ఆమె గత రెండు నెలలుగా కడుపునొప్పితో బాధపడుతుండగా ఆమె కొడుకు అయిన ఫిర్యాదిదారుడు సంగం బుచ్చన్న ఆమెను ఆసుపత్రిలో చూపించగా ఆమె మందులు వాడుతున్నది. గత రెండు రోజుల నుండి మరల కడుపునొప్పి వస్తుండడంతో ఆమె కుటుంబ సభ్యులతో వృద్ధాప్య స్థితిలో ఉన్న తనకి పదే పదే కడుపునొప్పి వస్తుండటంతో తాను బ్రతికి కుటుంబానికి భారం కాకూడదని బాధపడుతుండేదని, ఈ క్రమంలో ఆదివారం రాత్రి భోజనం చేసి పడుకొనిన తదుపరి సోమవారంఉదయం 6:00 గంటల సమయంలో బుచ్చన్న నిద్రలేచి వెళ్లి చూడగా అతని తల్లి కనిపించకపోవడంతో ఆమె గురించి వెతుకుతున్న క్రమంలో వారి ఇంటి ఎదురుగా ఉన్న భావి వద్ద ఆమె చెప్పులు కర్ర కనిపించడంతో వెంటనే అక్కడికి వెళ్లి చూడగా ఆమె శవం నీటిలో తెలియాడుతున్నది గమనించి చుట్టుపక్కల వారి సహాయంతో బయటకు తీశారని, తన తల్లి వృద్ధాప్య స్థితిలో కడుపు నొప్పి భరించలేక జీవితం మీద విరక్తి చెంది బావిలో దూకి చనిపోయినదని ఫిర్యాది అయిన సంగం బుచ్చన్న పోలీస్ స్టేషన్ కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా పోలీసులుకేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనది.

## తుంగతుర్తి పంచాయతీ ఆపరేటర్కు పంచాయతీరాజ్ సిబ్బంది ఘనంగా నివాళులు



గోవిందరావుపేట, సెప్టెంబర్ 15 (మేజర్ న్యూస్ సూర్య): ఆర్థిక ఇబ్బందులు, వేతనాలు సకాలంలో అందక ఆర్థిక వ్యవస్థ సంక్షేభంలోకి నెట్టేసిందంటూ బలవన్మరణం చెందిన తుంగతుర్తి పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ ఏలేటి సోమిరెడ్డికి సోమవారం పంచాయతీరాజ్ సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. సోమవారం ఉదయం విధి నిర్వహణలో భాగంగా కార్యాలయం చేరుకున్న పంచాయతీరాజ్ సిబ్బంది సోమిరెడ్డి మరణానికి నివాళులు అర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మమత, ఎంపీఓ శంకరయ్య, కంప్యూటర్ ఆపరేటర్స్ జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్, ఆపరేటర్లు దశరథ్, సంపత్ కుమార్, ఉదయ్ కుమార్, ప్రేమ్, ప్రశాంత్ కుమార్, రాంబాబు, రాహుల్, గణేష్, ప్రవీణ్, చరణ్, ప్రకాష్, రాంబాబు, శ్యామల, కృష్ణవేణి, తిరుపతి, తదితరులతోపాటు పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల ద్రోహి సీఎం రేవంత్ రెడ్డి



## ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్

పరకాల, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థుల ద్రోహి సీఎం రేవంత్ రెడ్డి అని ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు. ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం పరకాల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మీడియా సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీఎస్ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ ను విడుదల చేయాకుండా విద్యార్థులకు అన్యాయం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఓట్లతో , విద్యార్థుల తల్లిదండ్రుల ఓట్లతో గెలిచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు విద్యార్థులకు ఫీజు రియాంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయకుండ విద్యార్థుల జీవితాలతో సీఎం రేవంత్ రెడ్డి చెలగాటం ఆడటం చాలా బాధాకరం అన్నారు. ప్రతి పక్షంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విద్యార్థుల కు ఎలాంటి సమస్యలు లేకుండా చేస్తానని తెలిపారని విద్యార్థులకు ఫీజు రియాంబర్స్ మెంట్ విడుదల చేస్తానని హామీ ఇవ్వడంతో విద్యార్థులు కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లు వేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక పూర్తిగా విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం విద్యాశాఖ కు మంత్రిని నియమించకపోవడం సిగ్గుచేటు అన్నారు. విద్యార్థులు డిగ్రీలు పూర్తి చేసుకొని పై చదువులకు వెళ్లాలంటే విద్యార్థులకు ఫీజ రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను ప్రభుత్వం ఇవ్వక పోవడంతో ప్రైవేట్ విద్యాసంస్థలలో చదువుకున్న విద్యార్థులకు ప్రైవేట్ యాజమాన్యాలు



సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడంతో విద్యార్థులు మధ్యలోనే చదువులు ఆపాల్సిన పరిస్థితులు వచ్చాయని మంద నరేష్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి విద్యార్థులకు ఫీజు రియాంబర్స్మెంట్ విడుదల చేయకపోతే రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి విద్యార్థుల సత్తా ఏంటో చూపిస్తామని తెలిపారు. సీఎం స్పందించి విద్యార్థులకు న్యాయం చేయకపోతే జిల్లాలో పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు . కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు నాగుల పవన్ కళ్యాణ్, నాయకులు వేణు, కార్తీక్, రాహుల్, కిరణ్, సాయి ,వరుణ్, లక్ష్మణ్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల జీవితాలతో చేలగాటం ఆడుతున్న సీఎం రేవంత్ రెడ్డి

**పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్ ను, ఫీజు రీయింబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలి**

**లేదంటే మంత్రులు, ఎమ్మెల్యేల ఇండ్లను ముట్టడిస్తాం**

**కళాశాలలు చేస్తున్న బందు కు ఎస్ఎఫ్ఐ సంపూర్ణ మద్దతు**

**ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్**

హనుమకొండ, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ సూర్య: పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్ ను, ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్ ,మంద శ్రీకాంత్ లు డిమాండ్ చేశారు. సోమవారం హనుమకొండ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్నటువంటి బకాయిలను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలి అన్నారు. లేదంటే మూడు నాలుగు రోజులలో హనుమకొండ నగరంలో ఉన్నటువంటి మంత్రుల, ఎమ్మెల్యేల ఇండ్లను ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ముట్టడిస్తామని అన్నారు. రాష్ట్రంలో దాదాపు 8,158 కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్లో ఉందన్నారు. ప్రభుత్వం యొక్క మొండి వైఖరిని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, యజ మాన్యాలు, కళాశాలలు బందు చేస్తూ ప్రభుత్వానీ కి వ్యతిరేకంగా ధర్నాలు నిరసన కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. కళాశాలలు చేస్తున్న బందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ మద్దతు ఇస్తుందని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కళాశాలల యజమాన్యాలతో చర్చలు జరిపి పేద విద్యార్థులకు చదువు అందేలా చూడాలన్నారు. ఫీజులను ఎత్తి వేసేందుకు ప్రభుత్వం కుట్రలను మానుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి డిగ్రీ, ఇంజనీరింగ్ ,పీజీ ఇంటర్మీడియట్ ప్రైవేటు కళాశాలల యజమానులతో చర్చలు జరిపి పేద విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్ ను ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలన్నారు. లేదంటే రాష్ట్రా వ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి జస్వంత్ ,జిల్లా కమిటీ సభ్యులు చెన్నూరి సాయికుమార్, మల్లేష్, నాగరాజ్, రాహుల్ ,సాయి ,పవన్ తదితరులు పాల్గొన్నారు





## వికలాంగులకు 6వేలు,వృద్దులకు, వితంతులకు 4వేల పెన్షన్ వెంటనే అమలు చేయాలి

**ఎంఆర్ పిఎస్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కు మెమోరాండం**



పరకాల, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్, వికలాంగులకు 6వేలు, వృద్దులకు, వితంతువులు, ఒంటరి మహిళలకు, నేత, గీత , బీడి కార్మికులకు 4 వేల పెన్షన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎం ఆర్ పిఎస్ ఆధ్వర్యంలో సోమవారం పరకాల తహశీల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి పరకాల తహశీల్దార్ విజయలక్ష్మి కి మెమోరాండం అందచేశారు. ఈ సందర్భంగా ఎంఆర్ పిఎస్ పరకాల మండల ఇంచార్జ్ అంకిల్ల రాజు మాదిగ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు వికలాంగులకు, వృద్దులకు , చేయూత పెన్షన్ దారులకు పెన్షన్లు పెంచుతామని మాట ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా మేనిపేస్ట్ లో కూడా పెట్టడం జరిగిందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ను నిలబెట్టుకోవాలని లేని పక్షంలో వికలాంగులు, వృద్దులు , చేయూత పెన్షన్ దారులు తగిన గుణ పాఠం చెప్పుతారని పేర్కొన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంఆర్ పిఎస్ మండల కో ఇంచార్జ్ సుంచు రజిని కుమార్ మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు చిలుక కుమారస్వామి, ఒంటేరు గోపి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు అది వాసి ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం

**సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధబోయిన సురేందర్**



తాడ్వాయి సెప్టెంబర్ 15మేజర్ న్యూస్ సూర్య : నేడు మేడారంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఆదివాసీ ప్రజా సంఘాల సమావేశానికి అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధబోయిన సురేందర్ అన్నారు.సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మేడారంలోని సమ్మక్క భవన్లో ఏర్పాటుచేసే సమావేశానికి తరలిరావాలని వచ్చే ఏడాది సమ్మక్క సారలమ్మ జాతర,ప్రజ సంఘాల పాత్ర, సంస్కృతి పరిరక్షణ కోరకు ఉమ్మడి సమన్వయం తో కల్సిపని చేయుటకు రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశామని ఉమ్మడి వరంగల్ జిల్లా సంఘాల నాయకుల అభిప్రాయలు తీసుకుంటాము అని అన్నారు. సమ్మక్క సారలమ్మ జాతర మాస్టర్ ప్లాన్ పై చర్చ జిల్లా లో ఉన్న రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు వివిధ ఉద్యోగ సంఘాలు,ఉపాధ్యాయ నాయకులు, విద్యార్థి సంఘాలు, అడ్వకేట్ ఆదివాసీ డాక్టర్స్,రిటైర్డ్ ఉద్యోగ మేధావులు,ఆదివాసీ డి ఎం హెచ్ ఓ లు స్వచంధ సంస్థలు జాతర అభివృధి, సంస్కృతి సంప్రదాయాలు పరిరక్షణ పై సలహాలు సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు.

# మహిళలను కోటీశ్వరులు ను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

రాయపర్తి, సెప్టెంబర్ 15(మేజర్ న్యూస్ సూర్య):మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని స్వర్ణ భారతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో 4 కోట్లు 96 లక్షల రూపాయల బ్యాంక్ లింకేజీ రుణాలు, మదర్ యూనిట్స్ పంపిణీ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉదేశ్యంతో సిఎం రేవంత్ రెడ్డి మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందజేస్తున్నట్లు తెలిపారు.మహిళలు ఆర్దికంగా బలపడితే కుటుం





బం బలపడుతుందని అన్నారు.ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలు మహిళల ఆర్థిక సుస్థిరతకు ఎంతో ఉపయోగకరంగా మారుతున్నాయని అన్నారు .మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలను సద్వినియోగం చేసుకొని వ్యాపారాలు, ఉపాధి అవకాశాలను పెంచుకోవాలని సూచించారు. మహిళలు బలపడితే కుటుంబం బలపడుతుంది, సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు.అనంతరం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో కిషన్, ఏపీఎం రవీందర్,వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్,మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, టిపిసిసి మాజి కార్యదర్శి బిల్లా సుదీర్ రెడ్డి,మాచర్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కటాపూర్ వైద్య ఆరోగ్య కేంద్రంలో సౌకర్యాలు కల్పించాలని వినతి పత్రం

## బారాస పార్టీ యూత్ నాయకులు తడక సాయి

తాడ్వాయి సెప్టెంబర్ 15మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కాటాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు తడక సాయి ఆధ్వర్యంలో సోమవారం ములుగు సబ్ కలెక్టర్ మహేందర్ జి నీ కలిసి వినతిపత్రం అందజేశారు.కాటాపూర్ లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను 24 గంటల వైద్య సదుపాయం, ఆసుపత్రిలో ఎక్కువ బెడ్స్, అంబులెన్స్ కూడా ఏర్పాటు చేయాలని మారుమూల ప్రాంతంలో ఉన్న వైద్యారోగ్య కేంద్రంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహిపతి లక్ష్మయ్య, యూత్ నాయకులు గండు బిక్షపతి ,ఎల్పీ వెంకటేష్, సోషల్ మీడియా ఇంచార్జ్ బందెల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.







## వర్షాలకు పంటలు దెబ్బతినకుండా జాగ్రత్త వహించాలి

### ఏవో - హరి ప్రసాద్ బాబు

### ఎన్ఎస్ఎఫ్ఎం జిల్లా కన్సల్టెంట్ - పి.సారంగం

### సాగు బడిలో బాగంగా పంట క్షేత్రాల పరిశీలన



గీసుగొండ సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని గొర్రెకుంట గ్రామంలో వ్యవసాయ అధికారి పి.హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఏరువాక సాగుబడి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గెస్ట్ స్పీకర్ గా ఎన్ఎస్ఎఫ్ఎం జిల్లా కన్సల్టెంట్ పి.సారంగం పాల్గొన్నారు.కాగా సాగు బడి కార్యక్రమంలో బాగంగా ఇటీవల అధిక వర్షాలకు వివిధ పంటలలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వరి,ప్రత్తి,కంది,మొక్కజొన్న పంటలో ప్రస్తుతం రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వారు వివరించారు.

వరిలో.. వరి నాటిన తరువాత పిలకలు వేయు దశలో యూరియాఎకరాకు 30 కిలోల చొప్పున, ఆ తదుపరి చిరు పొట్ట దశ లోపులో 35 కిలోల యూరియాను,15 కిలోల పొటాష్ తో కలిపి వేయాలి.వరి లో పై పాటుగా ఎలాంటి కాంప్లెక్స్ ఎరువులు వాడకూడదు.కలుపు యాజమాన్యం వరి నాటిన 20-25 రోజులకు కలుపు 2-4 ఆకుల దశలో బిస్ పైరిబాక్ సోడియం 100 మి.లీ.(నామినిగోల్డ్) లేదా ట్రయఫామోన్+ ఇతఆక్సీసల్ఫ్యూరాన్ (కౌన్సిల్ యాక్టీవ్) 90 గ్రా. లేదా పెనక్సులం+ సైహలోఫోప్ బ్యూటైల్ (వివాయ లేదా రేపివోగ్జా)800 మి.లీ.ఒక ఎకరంకు చొప్పున వాడాలి.వరిలో ఉల్లికోడు మరియు కాండము తొలుచు పురుగు కనిపిస్తే కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు 10 కిలోలు లేదా ఫిప్రునిల్ గుళికలు 6 కిలోల ఒక ఎకరంకు చొప్పున పలుచగా నీరు ఉంచి వేసి అరికట్టాలన్నారు. ప్రత్తిలో..20, 40 ,60, 80 రోజులకి 4దఫాలుగా యూరియా 25-30 కిలోలు,10 -15 కిలోల పొటాష్ తోకలిపి వేసుకోవాలి. ప్రత్తిలో రసం పీల్చే పురుగు నివారణకు నీలి, పసుపు రంగు జిగురు అట్టలను ఎకరాకు 8-10 చొప్పున వాడాలి.ప్రత్తిలో గులాబీ రంగు పురుగు ఉధృతి తెలుసుకొనుటకు ఎకరాకు 4 చొప్పున లింగాకర్షకబుట్టలు అమర్చాలి.తొలిదశలో గ్రుడ్డు, చిన్న, చిన్న లార్వా లను చంపు మందులగు క్లోరోపైరిఫాస్ ప్రొఫెనోఫోస్, థైడికార్బ్, క్వినాలిఫాస్, ఇమామెక్టిన్ బెంజోయేట్ లాంటి మందులను నీమ్ ఆయిల్ తో కలిపి మార్చి, మార్చి వాడాలి.పంటలో నీరు నిలవకుండా బయటకు పంపించాలి. వర్షాలు తగ్గిన తర్వాత యూరియా మరియు పొటాష్ ఎరువులను సిఫారసు మేరకు వాడాలన్నారు.అనంతరం వంచనగిరిలోకంది పంట,ఊకల్ లో వరి పంట ప్రదర్శన క్షేత్రాలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు.కంది విత్తిన 45 రోజుల తర్వాత బాగా ఎత్తు పెరిగితే పైరు కొసలు తుంచి వేస్తే ప్రక్క కొమ్మలు పెరిగి దిగుబడి ఎక్కువగా వస్తుందన్నారు. ఆకుముడిత మరియు మారుక మచ్చల పురుగు నివారణకు వేప నూనె ఎకరాకు ఒక లీటరు లేదా క్లోరంట్రానిలిప్రోల్ 60 మి. లీ. లేదా క్లోరో ఫైరిపాస్ అర లీటర్ చొప్పున ఏదైనా ఒక మందును పిచికారి చేసి అరికట్టవచ్చునన్నారు.ఘన రూపంలో సాంప్రదాయంగా లభించు రసాయనిక ఎరువులగు డి ఏ పి మరియు యూరియాల వినియోగ సామర్థ్యం చాలా తక్కువగా 40% మాత్రమే ఉన్నందున, వీటికి బదులుగా పంటలపై ద్రవ రూపంలో లభించు నానో డి.ఏ.పితో పాటు నానో యూరియా ప్లస్ వాడినచో మొక్కల వినియోగ సామర్థ్యం ఆకుల ద్వారా చాలా ఎక్కువగా ఉంటుందన్నారు. 19-19-19, మల్టీ- కె,13-0-45 లను కూడా జాలుబట్టిన సమయంలో పంటపై పిచికారి చేసినచో ఇట్టి ఎరువులను ఆకుల రంధ్రాల ద్వారా తీసుకొని పంట దిగుబడిని పెంచుటకు దోహదద పాడుతాయన్నారు.కార్యక్రమంలో మొగిలిచెర్ల ప్యాక్స్ చైర్మన్ డి.రమేష్,వైస్ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి,ఏ ఈఓలు సంపత్,రజిని,కావ్య ఆభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ వార్షికోత్సవాలను

# ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

**మానుకోట జిల్లా కేంద్రంలో మూడు కోట్ల సెంటర్లో తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి చిహ్నం దగ్గర అధికారికంగా ఘనంగా నిర్వహించాలి**

**సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి**




**మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్(సూర్య):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబాబాద్ పట్టణ కార్యదర్శి వర్గ సమావేశం స్థానిక వీరభవన్ లో జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఘనంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు ముఖ్యంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటా విలీన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లా కేంద్రాల్లో అధికారికంగా నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ చూపాలని అన్నారు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని పాఠ్యాంశాల్లో చేర్చారన్నారు బిజెపి పార్టీకి సంబంధంలేని సాయుధ పోరాటాన్ని బిజెపి వాడుకుంటుంది అన్నారు అసలు బిజెపి సాయుధ పోరాటంలో పాల్గొనలేదని అన్నారు జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి చిహ్నం దగ్గర అధికారిక లాంచనాలతో జిల్లా యంత్రాంగం నిర్వహించాలని అన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 సాయుధ పోరాట వార్షికోత్సవాలను ముగింపు సందర్భంగా మూడు కోట్ల జంక్షన్ లోని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తి చిహ్నం దగ్గర ఘనంగా నిర్వహిస్తుందని ఈ కార్యక్రమంలో ప్రజలు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ సహాయ కార్యదర్శి దేశపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న పట్టణ కార్యదర్శి వర్గ సభ్యుడు వెలుగు శ్రావణ్ పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ఆన్లైన్ సేవలను

# సిఎస్సి సెంటర్లకు కేటాయించాలి

**- రాపెల్లి వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,టీసీవీడిస్స్**

**బచ్చన్నపేట సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్(సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాలను ఆన్లైన్ సేవలను మా యొక్క (కామన్ సర్వీస్ సెంటర్ )సిఎస్సి కి కేటాయించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపెల్లి వెంకటేశ్వర్లు,ఈరోజు జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే సందర్భంగా వినతి పత్రాన్ని సమర్పించడం జరిగిందిగ్రామీణ స్థాయిలో ఉన్నటువంటి మా యొక్క సిఎస్సి సెంటర్లో గత తొమ్మిది పది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వానికి, సంబంధి ంచిన సంక్షేమ పథకాలు మరియు కొన్ని రాష్ట్ర సర్వేలకు సంబంధించిన సేవలను ప్రజల వద్దకు తీసుకువెళ్లి సంబంధించినటువంటి నూతన సంక్షేమ పథకాలపై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ మా యొక్క సెంటర్లలో ఆన్లైన్ సర్వీసులు అందిస్తూ ఉన్నాం. అలాగే మా సెంటర్ ద్వారా మాకు స్వయం ఉపాధి చేసుకుంటూ ఉన్నాం తద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినటువంటి సంక్షేమ పథకాలు ఆన్లైన్లో మా సిఎస్సి సెంటర్లకు కేటాయించినట్లయితే రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ స్థాయిలో ఉన్న 13000 సిఎస్సి లు ఉన్నాయి. కాబట్టి అధిక మొత్తంలో ప్రజలు గ్రామీణ స్థాయి వరకు చేరుకునే అవకాశం ఉంటుంది అలాగే అలాగే ఆన్లైన్లో చేసుకునే సమయంలో వారికి సమయం వృధా కాకుండా ఒక గ్రామం నుంచి మండలానికి వెళ్లకుండా ఆర్థిక భారం కూడా తగ్గుతుంది ప్రజలకు అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపడుతు న్నటువంటి సంక్షేమ పథకాలు ప్రజా ప్రభుత్వం ఆశయం కూడా నెరవేరుతుందని అట్టి సంక్షేమ పథకాలను వినియోగించుకోవడానికి అవకాశం ఉంటుంది కాబట్టి అట్టి ఆన్లైన్ సర్వీసులను మా యొక్క సిఎస్సి సెంటర్ కు కేటాయించాలని ఈరోజు ఈ కార్యక్రమం ద్వారా వినతిపత్రాన్ని సంబంధిత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రిలయన్స్ డే రోజు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిసివిడిఎస్ఎస్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీలుకొన్నే రామకృష్ణ, వగలబోయిన కృష్ణ, జిల్లా వేల్స్ అనుపమహేందర్, తీగల అశోక్, భాష పాక విష్ణు, తదితరులు పాల్గొనడం జరిగింది.



## తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర అంతా కమ్యూనిస్టులదే..

**- సిపిఐఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి. నాగయ్య**



**కేసముద్రం,సెప్టెంబర్ 15:** సిపిఎం పార్టీ కేసముద్రం మండల కమిటీ సమావేశం సోమవారం బొబ్బల యాకూబ్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి జి. నాగయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. దేశంలో నిరుద్యోగం పెరిగి పోయిందని, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ రష్యా నుండి చమురు దిగుమతి నిలిపి వేయాలనే పేరుతో భారతదేశం ఎగుమతులపై 50 శాతం టారిఫ్ లు (సుంకాలు) పెంచాడని,యూరోపియన్ దేశాలపై భారత ఎగుమతుల పై సుంకాలు 100 శాతం పెంచాలని ఒత్తిడి తెస్తున్నాడని ఆరోపించారు. అమెరికా నుండి భారతదేశం లో దిగుమతులకు 11 శాతం సుంకాలు తగ్గించడం మన దేశంలో పత్తి రైతులు, కనీస మద్దతు ధర లభించక నష్ట పోతారని, వ్యవసాయం సంక్షోభంలో పడుతుందని, రైతుల ఆత్మహత్యలు పెరుగుతాయని, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు సైతం మూతపడే ప్రమాదం ఉందని, ఫలితంగా రైతులు,వ్యవసాయకార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు ఉపాధి లభించక పోరాటంలోకి వస్తారని, శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ పాలకులు చేసిన అవినీతి బంధుప్రీతి, కుంభ కోణాలతో,ప్రజా వ్యతిరేకత పెరిగి తిరుగుబాటు చేసి పార్లమెంట్లు ముట్టడిస్తే, రాజీనామా చేసి ప్రాణాలుదక్కించుకోవడానికి పారిపోయారన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ప్రజల తిరుగుబాటు తప్పదన్నారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం ఆనాటి నిజాం నవాబు, అతని రజాకార్ సైన్యాధ్యక్షుడు కాశీం రజ్వి, ఉపాధ్యక్షుడు విస్నూర్ రామచంద్రారెడ్డి ల అఘాయిత్యాలు ఆకృత్యాలను,ఎదిరించి దొరల గడీలను బద్దలు కొట్టింది, భూస్వాములను తరిమి కొట్టింది 4,500 గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాలు,10 లక్షల ఎకరాల భూములు పంచింది కమ్యూనిస్టులే ఎర్ర జెండాలే తప్ప మరెవరూ కాదన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరించాలని చూస్తున్న మతోన్మాదులకు, ప్రజా పోరాటాలతో సరైన సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల పార్టీ నిర్మాణ బాధ్యులు ఆకుల రాజు,జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు, మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న,నీరుటి జలంధర్, తాడబోయిన శ్రీశైలం,జల్లే జయరాజ్, కావటి నరసయ్య,అల్లుగొండ సావిత్ర, జాటోత్ వెంకన్న, సోమారపు ఎల్లయ్య, చందా వెంకన్న, గుగులోత్ కేశ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వివేకవర్ధినిలో ఘనంగా ఇంజినీర్ల దినోత్సవం



**కేసముద్రం, సెప్టెంబర్ 15 :** మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో సోమవారం ఇంజినీర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం యకాంతం గౌడ్ మాట్లాడుతూ “భారత ఇంజనీరింగ్ రంగానికి మోక్షగుండం విశ్వేశ్వరయ్య చేసిన సేవలు అపారమైనవని, ఆయన కృషి వల్లే అనేక జలవనరుల ప్రాజెక్టులు ఆవిష్కృతమయ్యాయని, దేశాన్ని సాంకేతికంగా అభివృద్ధి పథంలో నడిపించిన విశిష్ట వ్యక్తిత్వం ఆయనదని అన్నారు. విద్యార్థులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని కృషి, క్రమశిక్షణ, నిబద్ధతతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విశ్వేశ్వరయ్య సేవలను స్మరించుకున్నారు.

# ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్లు పెంచాలని డిమాండ్

## - వీహెచ్పీఎస్, చేయూత పెన్షన్ దారుల పోరాట సమితి ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా...



**కేసముద్రం,సెప్టెంబర్ 15:** దివ్యాంగులు,వివిధ పెన్షన్ దారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ వికలాంగుల హక్కుల పోరాట సమితి, చేయూత పెన్షన్ దారుల పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం కేసముద్రం మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, డిప్యూటీ తహసీల్దార్ ఎర్రయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీహెచ్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెపాక శంకర్,జిల్లా నాయకురాలు కాలేరు జ్యోతి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు గడిచిన పెన్షన్లు పెంచడం లేదని,కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రాక ముందు నెలకు రూ.2 వేలుగా ఉన్న పెన్షన్ ను రూ.4 వేలకు,రూ.4 వేల నుండి 6 వేలకు పెంచుతామని హామీ ఇచ్చి ప్రజలతో ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత హామీని విస్మరించారని అన్నారు. వెంటనే పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వికలాంగుల బ్యాక్ లాగ్ ఉద్యోగాలు, వికలాంగుల రాజకీయ రిజర్వేషన్ పంచాయితీల నుండి మొదలు చట్ట సభల వరకు వికలాంగు లకు కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో జనాభా దామాషా ప్రకారం వికలాంగుల వాటా ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజ్,వీహెచ్పిఎస్ జిల్లా నాయకులు రాంపల్లి వెంకన్న, మండల నాయకులు శ్రీదేవి, సదయ్య, ఎండి. రహమాన్,యాకయ్య, బ్రహ్మం,రమేష్,వితంతువులు సోమలక్ష్మి గుండేటి సుగుణ, వల్లదాస్ పుష్పమ్మ, ఈదురు బుచ్చమ్మ, మల్లమ్మ,కొమ్ము ముత్తమ్మ, వృద్ధులు ఎన్.ఎల్లయ్య,కొమ్ము యాకయ్య,కొమ్ము ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో చెరువులు జలకళ



## - మాజీ జడ్పీటీసీ గుడి వంశిధర్ రెడ్డి

**లింగాలఘణపురం సెప్టెంబర్ 15, ( మేజర్ న్యూస్ సూర్య ) :** తెలంగాణ మాజీ ఉపముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి గారి నిరంతర కృషి వల్ల మండలం లోని అన్ని గ్రామాల చెరువులు జలకళ తో నిండిన వెల లింగాలఘనపురం గ్రామ పాత చెరువు మత్తడి పోస్తున్న శుభసందర్భంగా ఈ రోజు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలు, పసుపు, కుంకుమ చల్లడం జరుగింది.తదనంతరం జరిగిన మీడియా సమీక్షా సమావేశంలో మండల నాయకులు పాల్గొని మాజీ జడ్పీటీసీ గుడి వంశిధర్ రెడ్డి మాట్లాడుతూ ఇంతలా అభివృద్ధి చేస్తున్న నియోజకవర్గం అభివృద్ధి ప్రధాత కడియం శ్రీహరి గారికి మండల రైతంగాం తరుపున రుణపడి ఉంటాం.ఎన్నడూ నియోజకవర్గం ని పట్టించుకోని మాజీ ఎంఎల్ఏ రాజయ్య వారి మాటలకూ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయడం జరిగింది ఒక చదువుకున్న వ్యక్తిలా మాట్లాడాలని రాజయ్య గారిని హెచ్చరించడం జరిగింది.ఉపఎన్నిక అనేది కోర్టు పరిధిలో వున్నా అంశం దాని గురించి నువ్వెందుకు గాయి గాయి అయి చిల్లర మాటలు మాట్లాడుతున్నావ్ రాజయ్య అవి తగ్గిచుకుంటే మంచిది నియోజకవర్గం ని, మండలాన్ని ఇంతలా అభివృద్ధి చేస్తున్న మా కడియం శ్రీహరి గారి గురించి మాట్లాడే ముందు వొళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించడం జరిగింది.ఎన్నడన్నా చెరువుల మొఖం చూసిన పాపన పోయావా రాజయ్య గారు ఒక ప్రజాస్వామ్యం లో వున్నా వ్యక్తిగా మేదులుకుంటే మంచిదని తాటికొండ రాజయ్య కి తెలియచేయడం జరిగింది ఇంకోసారి మా అభివృద్ధి ప్రధాత కడియం శ్రీహరి గురించి ఇష్టమున్నట్టు మాట్లాడితే కాంగ్రెస్ కార్యకర్తల నుండి జరగబోయే పరిణామాలు తట్టుకోలేరని తాటికొండ రాజయ్య ని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు, మండల నాయకులు,సమన్వయ కమిటీ సభ్యులు, పి.ఎ.సి.ఎస్ చైర్మన్లు, దేవస్థాన కమిటీ చైర్మన్, పి.ఏ సి.ఎస్ ఏ.ఎమ్.సి డైరెక్టర్లు, గ్రామశాఖ అధ్యక్షులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు,యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా విభాగం, నాయకులు, పాల్గొన్నారు.





# భారీగా తరలిన బిఆర్ఎస్ శ్రేణులు

## – రైతన్న కోసం రాజన్న పాదయాత్ర కార్యక్రమం



**లింగాలఘణపురం సెప్టెంబర్ 15,( మేజర్ న్యూస్ సూర్య ) :** తెలంగాణ రాష్ట్రంలో రైతులు పడుతున్న ఇబ్బందులు మరియు యూరియా గోసలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో తెలంగాణ మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య చేపట్టిన రైతుల కోసం రాజన్న పాదయాత్ర సంఘీభావంగా లింగాలగణపురం మండలం నుంచి ఈ కార్యక్రమనీకి రాష్ట్ర నాయకులు సేవెల్లి సంపత్, మండల పార్టీ అధ్యక్షులు బసనిగాని శ్రీనివాస్ గౌడ్, మబ్బు కరుణాకర్,నల్ల రాహుల్,గట్టగాళ్ల శ్రీహరి,గాదపాక విష్ణు.మండల పార్టీ నాయకులు,ముఖ్య కార్యకర్తలు, పాదయాత్రలో పాల్గొన్నారు.

# ఘనంగా నెహ్రూ నాయక్ గారి జన్మదిన వేడుకలు



**డోర్నకల్ సెప్టెంబర్ 15: మేజర్ న్యూస్ (సూర్య)** డోర్నకల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుమీర్ జైన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ సభ్యులు మాలోత్ నెహ్రు నాయక్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు నెహ్రు నాయక్ కు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజల ఆశీస్సులతో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సాధనాల వెంకటేశ్వర్లు,మాజీ పట్టణ అధ్యక్షులు సీనియర్ నాయకులు భూక్యా తారాచంద్ నాయక్, పట్టణ ఉపాధ్యక్షుడు హరికృష్ణ యాదవ్,మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాబా,మాజీ మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సుశీల్ జైన్,సీనియర్ నాయకులు బుట్టి విజయ్,వీరస్వామి, నంద,రైల్వే స్వామి,రాము, పాల్గొన్నారు.

# ఐఎఫ్టియు రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు విజయవంతం

## – సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు




**కేసముద్రం, సెప్టెంబర్ 15:** సెప్టెంబర్13 ,14 తేదీలలో కేసముద్రం హరిహర గార్డెన్ లో జరిగిన భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతుల విజయవంతం కావడానికి సహకరించిన కేసముద్రం మిత్రులు, శ్రేయోభిలాషులు, వ్యాపార ప్రతినిధులు, వివిధ ఉద్యోగులు,కార్మిక సోదరులతో పాటు ఈ రెండు రోజుల కార్యక్రమానికి ఆర్థికంగా సహకారం అందించిన వారికి,తమ కార్యక్రమాన్ని ప్రచారం జరిగే విధంగా సహకరించిన ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా మిత్రులకు భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ తరపున విప్లవ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పర్వత కోటేష్,శివారపు శ్రీధర్, హెచ్ లింగ్యా, ఏపూరి వీరభద్రం, భూక్య రాము, ప్రజావాద్ శోభన్, ఎండి జబ్బర్, అల్లి యాకాంబరం,నూకల మురళి, కట్ల నాగరాజు, సజ్జనపు సరస్వతి, పిన్నోజు చంద్రమౌళి తదితరులు ధన్యవాదాలు తెలిపారు.

# పెన్షన్లు పెంచే వరకు కాంగ్రెస్‌పై పోరాటం కొనసాగుతుంది

- ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ
- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ను చిత్తుచిత్తుగా ఓడిస్తాము
- ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు నద్దునూరి రఘు మాదిగ
- గ్రామాల్లో ఓటు అడిగే కాంగ్రెస్ నాయకులను అడ్డుకుంటాము
- విహెచ్‌పిఎస్ మండల కన్వీనర్ అర్షం చిరంజీవి



**ఆత్మకూరు సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆత్మకూరు మండల తహసిల్దార్ కార్యాలయాన్ని వికలాంగులు, చేయూత పింఛనుదారులు, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ముట్టడించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ మాట్లాడుతూ, "వికలాంగులకు రూ.6 వేల, చేయూత పింఛనుదారులకు రూ.4 వేల పెన్షన్ పెంచుతా మని రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ నెరవేర్చే వరకు పోరాటం ఆగదు. 45 లక్షల మంది పింఛనుదారులను మోసం చేసిన ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలి" అని డిమాండ్ చేశారు.రేవంత్ రెడ్డి ఇరవై నెలలుగా అధికారంలో ఉన్నా పెన్షన్ల పెంపుపై ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం దురదృష్టకరమని, పది లక్షల కొత్త దరఖాస్తుదారులను కూడా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. "ప్రజా వాగ్దానాలు నిలబెట్టని రేవంత్ రెడ్డి చరిత్రలో అబద్ధాల ముఖ్యమంత్రిగా మిగిలిపోతారు" అని వ్యాఖ్యానించారు. పెన్షన్లు పెంచకపోతే రాబోయే స్థానిక ఎన్నికల్లో ఒక్క పింఛనుదారుడు కూడా కాంగ్రెస్‌కు ఓటు వేయరని హెచ్చరించారు. "ముఖ్యమంత్రి మొండి వైఖరి కొనసాగితే 55 లక్షల పింఛనుదారులను ఏకం చేసి రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తాం" అని గద్దల సుకుమార్ మాదిగ హెచ్చరించారు. తహసిల్దార్ ఎన్. జగన్మోహన్ రెడ్డికి పెన్షన్ల పెంపుపై ప్రభుత్వాన్ని తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షుడు నద్దునూరి రఘు మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల కన్వీనర్ అర్షం చిరంజీవి, ఎం ఆర్ పి ఎస్ ఉపాధ్యక్షులు అరిషం సుధాకర్ మాదిగ, ఎం ఆర్ పి ఎస్ ప్రధాన కార్యదర్శి వేల్పుల గణేష్ మాదిగ, వి హెచ్ పి ఎస్ నాయకులు సిద్ధోజు రాజమౌళి, ముద్దం లింగమూర్తి యాదవ్, అరిశం సారమ్మ, అరిశం భద్రమ్మ, కొంగరి సాగరిక తదితరులు, అలాగే వి హెచ్ పి ఎస్, సి పి హెచ్ పి ఎస్, ఎమ్మార్పీఎస్ మండల కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# మహిళా కాంగ్రెస్ 41వ వ్యవస్థాపక దినోత్సవం

**జనగామ టౌన్ సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ సూర్య** అఖిలభారత మహిళా కాంగ్రెస్ 41వ వ్యవస్థాపక దినోత్సవం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర ఆధ్వర్యంలో జరుపుకోవడం జరిగినది ఆలిండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలంబ పిలుపుమేరకు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి సునీతా రావు ఆదేశాల మేరకు ఈరోజు 41వ మహిళా కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని రాజరాజేశ్వరి వృద్ధ ఆశ్రమంలో మహిళా కాంగ్రెస్ సోదరీమణులందరము కలిసి అక్కడ ఉన్న వృద్ధులందరికీ పండ్లు బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగినది మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిర మాట్లాడుతూ 1952లో మహిళా సెల్ ఏర్పడినది 1983లో ముంబాయి ఏఐసీసీ సమావేశం లో పూర్తిస్థాయి స్వతంత్ర సంస్థ హోదా ఇవ్వాలని తీర్మానం జరిగినది ఆ నిర్ణయాన్ని అమలు చేస్తూ 1984 సెప్టెంబర్ 15న బెంగళూరులో జాతీయ మహాసభ జరిగినది ఈ సభను ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ ముగింపు ప్రసంగం చేశారు మహిళలు అన్ని రంగాలలో ముందుంటున్నారు మహిళా శక్తి పెట్రోల్ బంకులు ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లు బస్సు ఓనర్లుగా మహిళా క్యాంటీన్లో మన సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు మంచి ప్రాధాన్యం కల్పిస్తున్నారు మహిళలందరము కలిసికట్టుగా పనిచేసి రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటామని చెప్పారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్ మహిళా కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ పిన్నింటి కావ్య శ్రీరెడ్డి బి రెడ్డి శ్రీలత రెడ్డి స్టేట్ సెక్రటరీ వంగాల కళ్యాణి జిల్లా ఉపాధ్యక్షురాలు మున్ని బేగం జనగామ టౌన్ అధ్యక్షులు జిల్లా జనరల్ సెక్రెటరీ వంగాల మల్లారెడ్డి టౌన్ అధ్యక్షులు బుచ్చిరెడ్డి మహిళా టౌన్ అధ్యక్షురాలు శ్రీలత టౌన్ ఉపాధ్యక్షురాలు అండాలు యూత్ కాంగ్రెస్ మండల బూత్ కమిటీ మెంబర్స్ అనిత నవనీత రఘు పాల్గొన్నారు



# విధుల్లో చేరిన గ్రామ పాలన అధికారులు



**పెద్దవంగర, సెప్టెంబర్ 15, (సూర్య న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో గ్రామ పాలన అధికారులను నియమించింది. పెద్దవంగర మండలంలోని ఎనిమిది మంది గ్రామ పాలన అధికారులు విధుల్లో చేరారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మార్వో మహేందర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. పెద్దవంగర జిపిఓగా వడ్లకొండ జ్యోతి, గంట్లకుంట్ల మద్దెల భాస్కర్, పోచంపల్లి రెడ్డబోయిన ప్రకాష్, చిన్నవంగర మాటేటి అనూష, వడ్డేకొత్తపల్లి, పోచారం, కొరిపల్లి గ్రామాలకు కే.బుచ్చిరామయ్య, చిట్యాల కట్టంకూరి సువర్ణ, బొమ్మకల్లు లంజేపల్లి సృజన, అవుతాపురం కిన్నెర వనిత లను గ్రామ పాలన అధికారులుగా రెవెన్యూ డిపార్ట్మెంట్ కు సంబంధించిన పనులన్నింటిపై విధులు నిర్వహించనున్నారు.

# శుభ్రత లేని అమీనాపురం పాత గ్రామపంచాయతీ



**కేసముద్రం,సెప్టెంబర్ 15:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురం పాత గ్రామపంచాయతీ శుభ్రత లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ మండల నాయకులు మంద భాస్కర్ అన్నారు. సోమవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురం గ్రామపంచాయతీని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ.. పాత అమీనాపురం గ్రామంలో సప్పిడుగుట్ట గ్రామపంచాయతీ, అమీనాపురం చెందిన వితంతువులు,వృద్ధులు, వికలాంగులతో పాటు సామాన్య ప్రజలు అమీనా పురానికి చెందిన పాత గ్రామపంచాయతీ దగ్గర పెన్షన్స్,రేషన్ బియ్యం తీసుకోవడానికి వస్తుంటారని తెలిపారు. ఈ ప్రదేశంలో ఎప్పుడు కాలుజారి కింద పడతామో తెలియని పరిస్థితిలో ఉన్నారని అన్నారు. ఇంత జరుగుతున్న మున్సి పాలిటీ అధికారుల పర్యవేక్షణ కరువైంద న్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వీడి సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# మోడల్ స్కూల్ విద్యార్థినికి గోల్డ్ మెడల్



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 15(మేజర్ న్యూస్ సూర్య):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థిని గొల్లెన శ్రీనిధి కిక్ బాక్సింగ్ రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించినట్లు ప్రిన్సిపల్ రెహమాన్ తెలిపారు. సోమవారం తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ పోటీలను వరంగల్ లో నిర్వహించారు. అండర్ 15 కేటగిరిలో కిక్ బాక్సింగ్ లో గోల్డ్ మెడల్ సాధించి, సౌత్ ఇండియా కిక్ బాక్సింగ్ లీగ్ పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. చిన్న వయసులోనే రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ లో రాణించడం పట్ల ప్రిన్సిపల్ రెహమాన్, అధ్యాపక బృందం, శ్రీనిధిని అభినందించారు.

# వికలాంగులు ఆసరా పెన్షన్‌దారుల ఆవేదన

- మాతో ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చాక మమ్మల్ని మరిచారు
- సీఎం రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ ధర్నా ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేత
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా ఇన్చార్జి బోడ సునీల్ మాదిగ



**దేవరుప్పుల సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో దివ్యాంగులకు, చేయూత పెన్షన్ దారులకు పెన్షన్లు పెంచి ఇస్తామన్న వాగ్దానాలను అమలు చేయాలనీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జనగామ జిల్లా ఇన్చార్జి బోడ సునీల్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో భాగంగా దేవరుప్పుల తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన ధర్నా నిర్వహించి తమ డిమాండ్లను వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నిక ప్రచారంలో వికలాంగులకు ఆరువేలు వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలకు గీత, చేనేత, బీడి కార్మికులకు నాలుగు వేలు పెన్షన్ ఇస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే నూతన పెన్షన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి 21 నెలలు గడుస్తున్న పెన్షన్లు అమలు కాక వికలాంగుల, ఆసరా పెన్షన్ దారుల జీవనవిధానం దెబ్బతిందని తెలిపారు. హామీలు ఇచ్చి మాతో ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి ఇప్పుడు మమ్మల్ని మరచిన కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తీరుకు ఈ ధర్నా, నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని మా హామీలు అమలు చేయలేని సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని మండిపడ్డారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలతో అనేక రకాలుగా పోరాటం చేస్తూ ధర్నా నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం వికలాంగుల హక్కుల పోరాట సమితి, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ ఆడెపు అండాలు కు వినతి పత్రాన్ని అందజేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ స్వామి నాయక్ సీనియర్ నాయకులు మేడ సుధాకర్ చింత యాదగిరి ఆనంద్ భూక్య దేవు ఉప్పుల కొండయ్య రాములు అనిల్ మరిపెల్లి వెంకటయ్య మరాటి సోమక్క దుద్దిల్ల పుష్పమ్మ చింత లక్ష్మయ్య చింత అంజయ్య దండు యాదగిరి ముఖ్య యాకు వికలాంగులు, ఆసరా పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి, చెక్కులను అందించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పెద్దవంగర, సెప్టెంబర్ 15, (సూర్య న్యూస్)** పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి లబ్ధిదారులకు చెక్కులను అంది ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, పేద ప్రజలందరికీ సంక్షేమ ఫలాలను అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఒక్కరికి సన్న బియ్యం,ఇందిరమ్మ ఇల్లు, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గ్యాస్ సబ్సిడీ లాంటి పథకాలను ప్రజలందరికీ అందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి ముందుకు వెళ్తున్నారని తెలియజేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 32 మంది లబ్ధిదారులకు గాను 32,03,712 రూపాయల కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ చెక్కులను మరియు 14 మంది లబ్ధిదారులకు గాను 5, 36,500 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుమాధవ్, ఎమ్మార్వో మహేందర్,మండల వ్యవసాయ అధికారి స్వామి నాయక్, ఆర్ ఐ లష్కర్, మండల ఇన్చార్జి విజయపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, ఉపాధ్యక్షుడు రంగు మురళి, డైరెక్టర్లు పూర్ణచందర్, గోపాల్ నాయక్, నాయకులు పోడిశెట్టి సైదులు, దాసరి శ్రీనివాస్, పన్నీరు వేణు, శ్రీనివాస్,మండల యూత్ అధ్యక్షుడు హరికృష్ణ, అధికారులు, పాల్గొన్నారు.







# విద్యార్థులకు ప్రశంసా పత్రాల అందజేత





**బచ్చన్నపేట సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య)** శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞాన వేదిక త్రైత సిద్ధాంతం జనగామ కమిటీ సభ్యులు కొన్నే ఉపేందర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో రామచంద్రపురం గ్రామంలో మరియు బచ్చన్నపేట మండల కేంద్రం లో 21,23-08-25 న నిర్వహించబడిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు మరియు పల్లకి ఉత్సవ ఊరేగింపు కార్యక్రమానికి వాణి హై స్కూల్ శ్రీ రామకృష్ణ హైస్కూల్, తుమ్మబలా హైస్కూల్, రామచంద్రపురం స్కూల్, విద్యార్థులు 300 మంది పాల్గొన్నారు శ్రీ కృష్ణ వేశధారన, రాధా వేశధారణ, భారత నాట్యం, భక్తి పాటలకు డ్యాన్స్ లు చేయడం జరిగింది వారందరికీ ఈ రోజు, వారి స్కూల్ లకు వెళ్లి ప్రశంసా పత్రాలను మరియు ఎగ్జామ్ ప్యాడ్స్, ప్రత్యేక జ్ఞాపికలను అందిస్తూ ఉపాధ్యాయులకు పిల్లలకు శాలువాలతో సత్కరించడం జరిగింది, ఈ కార్యక్రమానికి సహకరించిన ఉపాధ్యాయులకు పిల్లలలకు గ్రామస్తులకు జనగామ కమిటీ తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనగామ కమిటీ అధ్యక్షులు శ్రీనాథ్ శ్రేష్ఠి, భువనగిరి, కమిటీల అధ్యక్షులు దేవేందర్, లింగస్వామి, సూరజ్, మదర్, మణెమ్మ,అమృత శ్రీ పండు లావణ్య, మల్లేష్, సిద్దేశ్వర్, భూపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి,జోగిరెడ్డి, ఉపాధ్యాయులు,స్కూల్ పిల్లలు, పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు రావాల్సిన పథకాల అమల్లో జాప్యం





**జనగామ టౌన్ సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ సూర్య** చేనేత సమస్యలపై జనగాం జిల్లా మరియు జనగామ మరియు చుట్టూ ఉన్న గ్రామాలు ఎల్లంల సిద్ధంకి బచ్చన్నపేట బాణాపురం సంజయ్ నగర్ లింగాల ఘన్పూర్ సిరిపురం పటేల్ గూడెం మరికొన్ని గ్రామాల నుండి సుమారు 200 మంది పాల్గొన్నారు చేనేత కార్మికు లకు రావాల్సిన పథకాలు అమల్లో జాప్యం జరుగుతున్నందున చేనేత రుణమాఫీ గత సంవత్సరం ఆగస్టు 7 రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన కూడా ఇప్పటివరకు కూడా మాఫీ కాలేదు వెంటనే మాఫీ చేయాలని చేనేత భరోసా, చేనేత పెన్షన్లు, ప్రతి చేనేత కార్మికులకు స్టాండ్ మగ్గాలు , హెల్త్ కార్డులు తదితర అంశాలపై జనగాం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ పాషా కి ఇన్చార్జ్ సొసైటీ అధ్యక్షులు గుర్రం నాగరాజు ఆధ్వర్యంలో జనగామ చౌరస్తా నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు అందరూ ర్యాలీగా వెళ్లి చేనేత కళాకారులు అందరూ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఇందులో పాల్గొన్నవారు చిదురాల గణేష్ ఎనగందుల కృష్ణ జయ రాములు బిట్ల శంకర్ బిర్రు ఇస్తారు బిరు శ్రీరాములు మోహన్ కృష్ణ భార్గవ కొండ మల్లికార్జున్ ఎనగందుల యాదగిరి కూరపాటి శ్రీనివాస్ బేతి వెంకటేశ్వర్లు మెరుగు వెంకన్న తిరుమలేష్ రమేష్ మెరుగు ప్రసాద్ చేనేత కళాకారులు పాల్గొన్నారు

# గూడూరు గ్రామంలో రైతు అవగాహన సదస్సు



**కమలాపూర్ సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ సూర్య :-** కమలాపూర్ మండలంలోని గూడూరు గ్రామంలో ఇన్సెక్టిసైడ్ ఇండియా లిమిటెడ్ ట్రాక్టర్ బ్రాండ్ కంపెనీ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా కరీంనగర్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ రవీందర్ రెడ్డి హాజరై రైతులకు వివిధ పంటల గురించి అవగాహన కల్పించారు. రైతులకు వరి, పత్తి, మిరప పంటలలో వచ్చే సమస్యల గురించి రైతులకు వివరించారు. ప్రధానంగా పత్తి పంటలో రసం పీల్చే పురుగు నివారణకు షిన్వా, హర్కిలస్ గురించి, వరి పంటలో ప్రధానంగా వచ్చే తెగుళ్ల నివారణకు ఇజుకి, పల్సర్ వాడే విధానం గురించి చెప్పారు. ఈ రైతు అవగాహన సదస్సుకు రైతులు అధిక సంఖ్యలో హాజరై వారికి సంబంధించిన పంట సమస్యలపై కంపెనీ ప్రతినిధులను తగిన సమాచారం అడిగి తెలుసుకున్నారు. కంపెనీ ప్రతినిధులు పంటలకు సోకే చీడపురుగులను ఏ విధంగా అంతమొందించి పంటను రక్షించుకొని అధిక దిగుబడి సాధించి రైతులు లాభాల బాటలో పయనించేందుకు చేయవలసిన పనులను ఈ సందర్భంగా రైతులకు సూచించారు.




# పెన్షన్ పెంచుతావా సీఎం పదవికి రాజీనామా చేస్తావా

## - వికలాంగుల సంఘం డిమాండ్



**తరిగొప్పుల సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ సూర్య** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వృద్ధులకు వితంతువులకు చేయూత పెన్షన్ పెంచుతామని చెప్పి నేటి వరకు పెంచలేదని వి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు కృష్ణమూర్తి అన్నారు తరిగొప్పుల మండలంలోని తాహసిల్దార్ కార్యాలయంలో విహెచ్పిఎస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు భూచ్యల వంశీ అధ్యక్షతన తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ మహిపాల్ రెడ్డి కు సోమవారం రోజున వినతి పత్రం అందించారు అనంతరం ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వితంతువులకు చేయూత పింఛన్ దారులకు 2000 నుంచి 4000 వేల రూపాయలు వికలాంగులకు 4000 నుంచి 6000 పెన్షన్ పెంచుతాం అని చెప్పి నేటి వరకు కూడా పెన్షన్ పెంచకపోవడం బాధాకర విషయం అని వారు తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సుమారు 22 నెలలు కావస్తున్న నేటి వరకు పెన్షన్ పెంచలేదని కొత్త పెన్షన్ కూడా మంజూరు చేయ కుండా సిగ్గుచేటని వారి మండిపడ్డారు మందకృష్ణ గారి నాయకత్వంలో సుమారు రెండు నెలల నుంచి రాష్ట్రంలో పెన్షన్ పై పెద్ద ఎత్తున యుద్ధం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చీమకుట్టినట్టు కూడా లేదని ఇప్పటికైనా పెన్షన్లు పెంచకపోతే సీఎం పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సుంకరి ఐలయ్య మల్లయ్య వెంకటయ్య యాదయ్య రోసమ్మ తిరుపతి సుధాకర్ పాల్గొన్నారు.



# దేశాభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర కీలకం

**హసన్ పర్తి, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ (సూర్య).** దేశాభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర కీలకమని, భారీ ప్రాజెక్టులు, భారీ పరిశ్రమలు, ఆకాశ హర్మ్యాలు, ప్రముఖ ఆలయాలు, విద్యుత్ కేంద్రాలు, రాష్ట్ర, జాతీయ రహదారులు, రైల్వేలు, విమానాశ్రయాలు, దేశ రక్షణకు తయారు చేసే ఆయుధ కర్మాగారాలు మనం వినియోగించే అనేక రకాల యంత్ర సామాగ్రి ప్రతీది ఇంజనీర్ల పైనే ఆధారపడి ఉంటుందని వాసవి క్లబ్స్ ఐ పీ సీ చకిలం రాజేశ్వర్ రావు అన్నారు. వాసవి క్లబ్ హసన్ పర్తి అధ్వర్యంలో సోమవారం జాతీయ ఇంజనీర్స్ డే సందర్భంగా ముందుగా ప్రముఖ ఇంజనీర్, పండితుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని ఎస్ ఆర్ఎస్పీ క్యాంపు లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆర్ టీ సి కాలనీలోని విద్యుత్ కార్యాలయంలో టీజీ ఎన్పిడీసీఎల్ ఏ ఈ శిరీష్, సబ్ ఇంజనీర్ స్వామి నాయక్ లను ఘనంగా సత్కరించారు. క్లబ్ అధ్యక్షుడు సంద్రు నాగేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కోశాధికారి ఎన్. మాధవ్ శంకర్, జెడ్ సీ ఎన్ . సుధీర్, డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ ఎ.శంకర్, మాజీ అధ్యక్షులు వి. భీష్మనాధం, మంచెన. శ్యామ్ సుందర్, ఎ.రమేశ్, పాల్గొన్నారు.



# డ్రగ్స్, సోషల్ మీడియా మోసాలపై కళాజాత



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 15(మేజర్ న్యూస్ సూర్య):** భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్ లో సోమవారం డ్రగ్స్ వాడకం, మూఢనమ్మకాలు, సామాజిక రుగ్మతల నిర్మూలన, ఆన్లైన్ బ్యాంకింగ్ మోసాలు, సోషల్ మీడియా, బెట్టింగ్, రోడ్డు ప్రమాదాలు, ర్యాగింగ్, సైబర్ మోసాలు తదితర అంశాలపై వరంగల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజంలో చోటుచేసుకుంటున్న డ్రగ్స్ వాడకం, రోడ్డు ప్రమాదాలు, ఆన్‌లైన్ మోసాలపై కళాకారుల బృందం తమ ప్రదర్శనల ద్వారా విద్యార్థులకు వివరించి చైతన్య పరిచారు. గంజాయి, డ్రగ్స్, గుట్కా తదితర మత్తు పదార్థాల వల్ల యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రెహమాన్, హెడ్ కానిస్టేబుల్ శంకర్, కళాబృందం ఇంచార్జ్ నాగమణి, విలియమ్స్, వెంకటేశ్వర్, రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీవో నియమ నిబంధనలు పాటించకుండా రోడ్డు ఎక్కుతున్న ప్రతి వాహనంపై కేసు నమోదు



**జనగామ టౌన్ సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ సూర్య** జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ చౌరస్తా వద్ద పోలీస్ కంట్రోల్ రూం ఏరియాలో ట్రైయిని మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ లు(ఎంవిఐ) సంపత్ గౌడ్, మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం తనిఖీలు చేపట్టారు. ఆర్టీవో నియమ నిబంధనలు పాటించకుండా రోడ్డు ఎక్కుతున్న ప్రతి వాహనంపై కేసు నమోదు చేస్తున్నారు. సోమవారం ఒకే రోజు 8 కేసులు నమోదయ్యాయి వారి వెంట కానిస్టేబుల్స్ వెంకటేష్ సమ్మదు,హెూంగార్డ్ పాల్గొన్నారు.

# డ్వాక్రా సంఘాలకు దసరా కానుకగా రూ.15 వేలు



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 15(మేజర్ న్యూస్ సూర్య):** మహిళల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు దసరా కానుకగా అందిస్తున్న రివాల్వింగ్ ఫండ్ గ్రాండ్ భీమదేవరపల్లి భరతమాత మండల సమాఖ్యకు విడుదలైనట్లు ఏపీఎం వేణు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మండలంలోని ముల్కనూర్, కొత్తకొండ, రత్నగిరి గ్రామాల్లో 2025 సంవత్సరంలో నూతనంగా ఏర్పడిన 3 మహిళా సంఘాలకు రూ.15 వేల చొప్పున రూ.45 వేల ఫండ్ విడుదలైనట్లు పేర్కొన్నారు. ఈ ఆర్థిక సహాయం మహిళల ఆర్థిక బలోపేతానికి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తోడ్పడుతుందన్నారు. దసరా పండుగ సందర్భంగా ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఒక్కో సభ్యురాలికి 2 చీరల చొప్పున ఇవ్వనున్నట్లు చెప్పారు. ఒక్కో చీర ధర రూ.800 ఉంటుందన్నారు.

# ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి



**దామెర:సూర్య(మేజర్ న్యూస్)** మండల ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి పిలుపులో భాగంగా దామెర మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గోవిందు రవికుమార్ ఆధ్వర్యంలో దామెర మండల అంబేద్కర్ సెంటర్ నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు వికలాంగులు మరియు చేయుత పెన్షన్ దారులు వికలాంగుల హక్కుల పోరాట సమితి, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి చేయూత పెన్షన్ హక్కుల పోరాట సమితి సభ్యులు వివిధ ఉద్యమ అనుబంధ సంఘాల సభ్యులు ఎమ్మార్వో కార్యాలయం వరకు చేరుకొని పెద్ద ఎత్తున ధర్నాను నిర్వహించడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం తక్షణమే వికలాంగులకుఆరు వేలు,వృద్ధులు వితంతువులు,ఒంటరి మహిళలు,నేత బీడీ కార్మికుల పెన్షన్లను నాలుగు వేల రూపాయలు, కండరాల క్షీణత కలిగిన వారికి పది హేను వేల రూపాయలు అమలు చేయాలని అలాగే ఇప్పటికే దరఖాస్తు చేసుకొని ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికీ నూతన పెన్షన్ లు మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. వికలాంగులకు రాజకీయంలో భాగస్వామ్యం కల్పించాలని ఇట్టి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తక్షణమే తీసుకువెళ్లాలని కోరి డిప్యూటీ తహసిల్దార్ కి వినతి పత్రంఅందచేశారు. ఈ కార్యక్రమంలో దామెర మాజీ సర్పంచ్ గురజాల శ్రీరామ్ రెడ్డి, దామెర మాజీ వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, బిజెపి దామెర మండల అధ్యక్షుడు వేల్పుల రాజ్ కుమార్, వికలాంగుల పెన్షన్ దారుల మండల కమిటీ, దామెర మండల ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులు, వివిధ సంఘాల ఉద్యమ నాయకులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**గూడూరు సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య):** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ధరావత్ వీరన్న బానోతులాల్య రైతు కుటుంబాలను సోమవారం రోజున ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ పరామర్శించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని రష్యా యుక్రెయిన్ యుద్ధం వల్ల చైనా రష్యాలనుండి మన దేశానికి వచ్చే యూరియా రాకపోవడం వల్ల ఈ సంక్షోభానికి కారణమని కేంద్రం నుండి వచ్చే యూరియా ను తగ్గించడంతో రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని యాసంగి పంటకు కూడా సరిపడా యూరియా ను రైతులకు అందిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు లు అహర్నిశలు యూరియా కోసం ప్రయత్నం చేస్తున్నారని మహబూబాబాద్ జిల్లాలో సుమారు పదివేల ఎకరాల రికార్డులో లేని పోడు భూములు ఉన్నాయని జిల్లాలో యూరియా తగ్గడానికి కారణమని కొన్ని పార్టీలు యూరియా కృత్రిమ కొరతను సృష్టించి రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని రైతు క్షేమం కోరే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మండలంలోని యూరియా పంపకం విషయంలో సహకరిస్తున్న వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ పోలీస్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టే వెంకన్న, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు బుడగే సతీష్ గౌడ్, మండల నాయకులు చంటి స్వామి, మధు, దుబ్బ తండా మాజీ సర్పంచ్ బాలాజీ నాయక్, మల్లేష్ పాల్గొన్నారు.





# పెండింగ్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలి

## - లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం

## - బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ హెచ్చరిక



హసన్పర్తి, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ (సూర్య). రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేయనున్నట్లు ఆయన హెచ్చరించారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కళాశాలల్లో 2022 నుంచి 2025 వరకు సంవత్సరాలకు గాను రూ.570 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ లు బకాయిలో ఉన్నాయని, దీంతో ప్రైవేట్ కళాశాలల యజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని, విద్యార్థులు చదువుకున్న సర్టిఫికెట్లను ప్రభుత్వం స్కాలర్షిప్ లు చెల్లించకపోవడం మూలంగా ప్రైవేట్ కళాశాలల యజమాన్యాలు విద్యార్థులు చదువుకున్న సర్టిఫికెట్లను ఇవ్వకపోవడం మూలంగా ఉన్నత చదువులకు దూరమవుతున్నారని వేణుగోపాల్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న బకాయిలను ఇప్పటికైనా విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేయనున్నట్లు హెచ్చరించారు.

# పెన్షన్ లు పెంచకుంటే ముఖ్యమంత్రి పదవికి వెంటనే రాజీనామా చేయాలి



**నర్సింహులపేట సెప్టెంబర్ 15 సూర్య మేజర్ న్యూస్.** మండలంలో చేయూత ఫెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయ ముట్టడి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మందుల పరిశురాములు మాదిగ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విహెచ్ పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జెరిపోతుల నారాయణ, మరియు జిల్లా సెక్రెటరీ కొమిరె ఉపేందర్ మాదిగ తహసిల్దార్ రమేష్ బాబుకు శ్వేత పత్రాన్ని అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు వృద్ధులకు వితంతువులకు చేయూత పెన్షన్ దారులకు 2000 నుండి 4000,వికలాంగులకు 4000 నుండి 6000 లకు ఫెన్షన్ లు పెంచుతామని మోసం చేసి ఈరోజు ప్రభుత్వం ఏర్పాటు చేసుకుని సుమారుగా 22 నెలలు కావస్తున్న ఇప్పటి వరకు పెన్షన్ పెంచకపోవడం సిగ్గు చేటు అన్నారు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో సుమారుగా 2 నెలల నుండి రాష్ట్రంలో ఫెన్షన్ ల పై పెద్ద యుద్ధం జరుగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి చీమ కుట్టినట్టుకూడా లేదన్నారు, ఇప్పటికైనా ఫెన్షన్లు పెంచకపోతే వెంటనే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చేయూత పెన్షన్ దారులు నర్సింహులపేట టౌన్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దూరు పరిశురాం మరియు ఏర్పుల చద్రయ్య జెల్లీ బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# విలీన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి

## - నల్లు సుధాకర్ రెడ్డి

**మరిపెడ,సెప్టెంబర్ 15,మేజర్ న్యూస్(సూర్య):** విలిన దినాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు,ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు.సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో మరిపెడ మున్సిపల్ కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట వార్షిక ఉత్సవాలలో భాగంగా అమరవీరుల చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనపై ప్రజాకారుల ఆకృత్యాలపై దొరల దేశ్ముకుల దౌర్జన్యాలపై కమ్యూనిస్టుల నాయకత్వంలో కొనసాగిన విరోచిత పోరాటంలో 3500 మంది కార్యకర్తల బలిదానాలతో పది లక్షల ఎకరాల భూమి పేదలకు పంచి వేలాది గ్రామాలను భూస్వాముల కబంధహస్తాల నుండి విముక్తి చేసి నిజాం పాలన అంతానికి చరమగీతం పాడి హైదరాబాద్ స్టేట్ భారత్లో విలీనం అయ్యే విధంగా పోరాడిన ఘన చరిత్ర కేవలం కమ్యూనిస్టులు అదే అని అన్నారు.నాటి పోరాటంతో ఎలాంటి సంబంధం లేని బీజేపీ చరిత్రను వక్రీకరించి హిందూ,ముస్లిం పోరాటముగా చిత్రీకరించే ప్రయత్నాలను తెలంగాణ ప్రతిబిడ్డ తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ వెళ్లిన దినోత్సవాలను ప్రభుత్వమే అధికారంగా నిర్వహించి పోరాట వీరులైన రావి నారాయణరెడ్డి,ముగ్ధం మొయినుద్దీన్,బద్దం ఎల్లారెడ్డి,దొడ్డు కొమరయ్య, చాకలి ఐలమ్మ ల చరిత్రను పార్టీ అంశాలలో చేర్చాలని వారి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ,పట్టణ కార్యదర్శి మల్లెపాక యాకన్న, అక్కినపల్లి రాములు,నాగిని వెంకన్న,పాక నరేష్,నాయిని సోమయ్య,గుగులోతు మంగీలాల్,రాసాల వీరేందర్ తదితరులు ఉన్నారు




# ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన డిసిహెచ్ఎస్



**గూడూరు సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య):** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం రోజున డి సి హెచ్ ఎస్ చింత రమేష్ సందర్శించారు ఈ సందర్భంగా ఆసుపత్రి లో మందుల నిల్వ సిబ్బంది హాజరు పేషంట్ల నమోదు వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆసుపత్రిలోని పేషెంట్ల ను వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు అనంతరం డాక్టర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రభలే సమయం కాబట్టి డాక్టర్లు ఆస్పత్రి సిబ్బంది సెలవులు పెట్టకుండా అందుబాటు లో ఉంటూ పేషెంట్లకు సేవలు అందించాలని ఆయన అన్నారు అనంతరం స్థానికులు పేషెంట్లు ఆసుపత్రికి వైద్యుల సిబ్బంది కొరత ఉందని సుమారు 100 నుండి 150 మంది పేషెంట్లు వస్తున్నారని చిప్ సూపర్నెంట్ డాక్టర్ వీరన్న తమకు అందుబాటులో ఉండి 24 గంటలు ఉత్తమమైన వైద్యసేవలను అందిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రికి చీఫ్ సూపర్డెంట్ డాక్టర్ వీరన్న ఆసుపత్రి డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.





# ఉత్తమ ఉపాధ్యాయుడిని సన్మానించిన కాంగ్రెస్ నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్

**గూడూరు సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య):** మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఎన్ మల్లయ్య మండల ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న సందర్భంగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లయ్యను శాలువా, జ్ఞాపికతో సోమవారం ఘనంగా సన్మానించారు అనంతరం పాఠశాల విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ మాట్లాడుతూ. అంకిత భావంతో పనిచేస్తూ పాఠశాల అభివృద్ధికి మల్లయ్య సార్ కృషి చేయడం అభినందనీయమని మండలంలోనే అత్యధిక విద్యార్థులు ఇక్కడి పాఠశాలలోనే ఉన్నారని, ఈ పాఠశాల అభివృద్ధి తమ వంతు సహకారం అందిస్తామని బుడిగె సతీష్ గౌడ్ అన్నారు. గతంలోనూ పాఠశాల అవసరార్థం రూ.20వేల ఆర్థిక సాయం అందించానని, అలాగే, ఈసారి సొంత ఖర్చులతో పాఠశాల భవనానికి పెయింటింగ్ వేయించానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు ఎలాంటి అవసరం ఉన్నా.. తీర్చేందుకు ముందుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకన్న, అర్రెం వీరస్వామి, బొల్లి సారయ్య, సమ్మెట శ్రీను, భూపతి శ్రీను, బత్తుల రామన్న, గుర్రం ప్రభాకర్, పొడకంటి క్రాంతి, గణేష్, లోకేష్ తదితర ముఖ్యులు పాల్గొన్నారు.



# రెడ్డి జాగృతి జిల్లా అధ్యక్షుడిగా పెంటపూర్తి ప్రదీప్ రెడ్డి



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 15(మేజర్ న్యూస్ సూర్య):** భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామానికి చెందిన పెంటపూర్తి ప్రదీప్ రెడ్డి రెడ్డి జాగృతి హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు ఎడ్ల ఉప్పల్ రెడ్డి ఆయన నియామకాన్ని సోమవారం ప్రకటించారు. ప్రదీప్ రెడ్డి విద్య, ఉపాధి, సంక్షేమ కార్యక్రమాల్లో పనిచేశారని తెలిపారు. ఈ సమావేశానికి నాయకులు, ప్రజలు పెద్దఎత్తున హాజరయ్యారు.

# వివాహితకు ఆర్థిక సహాయం

**కొడకండ్ల, సెప్టెంబర్15, మేజర్ న్యూస్ (సూర్య)** పెద్దవంగర,మండలం కాన్వాయిగూడెం గ్రామానికి చెందిన వివాహిత తాండాల.కళ్యాణి ఇటీవల అనారోగ్యం తో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ అధ్యక్షులు పెద్దపూడి ప్రసన్న వాట్స్ ఆప్ వేదికగా ఫ్యామిలీ పరిస్థితిని ఒక్క చిన్న మెసేజ్ రూపం లో వ్రాసి గ్రూప్ లో పోస్ట్ చేయగా దాదాపుగా 37 మంది గ్రూప్ సభ్యులు స్పందించి ఫోన్ ఫే, గూగుల్ పే ద్వారా 23,010 రూపాయలను 25 కేజీల బియ్యం, 10 లీటర్ల వంట నూనెను సేకరించడం జరిగింది.ఫ్రెండ్లీ కేర్ సభ్యులు ఈ రోజు బాధిత కుటుంబాన్ని పరామర్శించి దైర్యం చెప్పి వారికీ అందించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీ పెద్దపూడి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఎదుటి వారు బాధలో, కష్టాల్లో ఉన్నప్పుడు మానవత్వం తో స్పందిస్తూ వారిలో ధైర్యాన్ని నింపి తోచిన సాయం చేస్తూ అండగా నిలబడటమే అసలైన సాయం అన్నారు. తెలిసిన వారికి పరిచయం ఉన్నవారికి మాత్రమే సాయం చెయ్యడం కాదు, ముక్కు మొహం తెలియని వారికీ కూడా సాయం చేయడమే అసలైన సాయం, మానవత్వం అన్నారు. అలాగే ఒక చిన్న మెసేజ్ ద్వారా స్పందించి తోచిన ఆర్థిక సాయం చేసిన ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ వాట్స్ ఆప్ గ్రూప్ సభ్యులందరిని అభినందిస్తూ, ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ అర్హులైన పేదలకు కొరకు మాత్రమే పని చేస్తుందని తెలియజేశారు.అలాగే పెద్దలు కొడకండ్ల మండల నాయకులు మసురం వెంకట్ నారాయణ, వీరదాసు నవీన్, మోడల్ స్కూల్లో విధులు నిర్వహిస్తున్న కడవెండి జెరూపోతుల సుధాకర్ బాధిత కుటుంబానికి దైర్యం చెప్పారు. ఈ కార్యక్రమం లో గ్రామస్థులు, గ్రామ పెద్దలు ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు..

# సమాజ నిర్మాణం తరగతి గదిలోనే నిర్మింపబడుతుంది

## - ప్రిన్సిపల్ ఉపేందర్ రావ్

## - సోషల్ స్టడీస్ టీచర్స్ ఆధ్వర్యంలోమోక్ ఎన్నికలు





**నెల్లికుదురు సెప్టెంబర్15 మేజర్ న్యూస్(సూర్య)** నవ సమాజ నిర్మాణం తరగతి గదిలోనే నిర్మింపబడుతుందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఉపేందర్ రావ్అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులు తుమ్మ సతీష్,బోడ దేవేందర్ ఆధ్వర్యంలో ఘనంగా మోక్ ఎన్నికలు నిర్వహించారు.అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నికల నియమావళి సరళివిధానం గురించిఉపాధ్యాయుల విద్యార్థులకు తెలియజేశారని అన్నారు. స్కూల్ హెడ్ బాయ్,హెడ్ గర్ల్ నియమించుకోవడం జరిగిందని ఎన్నికలో మొత్తం 526మందు విద్యార్థులు పాల్గొన్నారని అన్నారు. ఇంటర్మీడియట్ సెకండియర్ చదువుతున్న సీఈసీ విద్యార్థి 226 ఓట్లతో ఇరుగు స్టాలిన్ హెడ్ బాయ్ గా గెలుపొందాడని,90 ఓట్లతో తుప్పతూరి అఖిలహెడ్ గర్ల్ గా గెలుపొందిదని అన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగాజరిగేలాకృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.

# 39 వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ క్రీడలలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన జెడ్ పి హెచ్ ఎస్ పోగుల్లపల్లి విద్యార్థులు

## - అభినందనలు తెలిపిన ప్రధానోపాధ్యాయులు సిహెచ్ విష్ణువర్ధన్ రావు







**కొత్తగూడ,సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య)** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన 39 వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ క్రీడలలో రాష్ట్రస్థాయికి ఎంపికైన జెడ్పిహెచ్ఎస్ పొగుల్లపల్లి విద్యార్థులు రెడ్డబోయిన హర్షిత, ఆంగోత్ రాజేష్,లుఎంపికైనారు. ఎంపికైన విద్యార్థులకు పాఠశాలప్రధానోపాధ్యాయులు సిహెచ్ విష్ణువర్ధన్ రావు, అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు శారీరకంగా,మానసికంగా దృఢంగా ఉండడానికి ఉపయోగపడతాయని, అలాగే విద్యార్థులలో క్రీడల ద్వారా పోటీతత్వం పెంపొందించడానికి, క్రీడా స్ఫూర్తిని కూడా పెంపొందుతారని తెలిపారు. ఈ నెలలో 25 నుండి 29 వరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో పాల్గొనబోతున్నారని తెలియజేస్తూ రాష్ట్రస్థాయిలో కూడా మెరుగైన ఆటతో రాణించాలని, జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్.భాస్కర్, సుమన్, సుధాకర్, రాజ్ కుమార్, సాంబయ్య, వసంత, జమ్మేలాల్, సూరయ్య, సిహెచ్.బేబి,మాధవి, మదన్మోహన్, బిక్షపతి పాల్గొన్నారు.

# వికలాంగులు చేయూత పెన్షన్ దారుల మహా ధర్నా



**కొడకండ్ల, సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ సూర్య** కొడకండ్ల మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ముందు వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు మరియు వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, మరియు అన్ని రకాల చేయూత పెన్షన్లు దారులకు రూ 4 వేలకు పెంచాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా సోమరవం నాడు కొడకండ్లమండల తహశీల్దార్ కార్యాలయం ముందు మహాధర్నాను చేసారు వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులువీరదాసు నవీన్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ సియంరేవంత్ రెడ్డి ఇచ్చిన అమ లు చేయాలనీ,పక్క రాష్ట్రం అయినటువంటి ఆంధ్రపదేశ్ రాష్ట్రంలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు పెంచి ఇస్తున్నాడు.కానీ తెలంగాణలో రూ 6 వేలు ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులను మోసం చేశాడని ఆరోపించారు.2023 ఎన్నికల సమయంలో వికలాంగుల పెన్షన్ 6 వేలు , మిగితా చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ 4 వేలకు పెంచాలని ఆయన కోరారు, పించ్న్ ను పెంచుతారనే కాంగ్రెస్ పార్టీ కీ ఆవకాశం ఇచ్చామనీ, ఇచ్చిన మాట కు కాంగ్రెస్ పార్టీ ఉండకపోతే తగిన తీర్పును ఇస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్ కోల చంద్రమోహన్, కు వినతిపత్రం అంజేసారు. ఈ కార్యక్రమం లో దివ్యాంగులు పాల్గొన్నారు.

# పెండింగ్ రీయింబర్స్ మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి

**మరిపెడ,సెప్టెంబర్ 15,మేజర్ న్యూస్(సూర్య):** పెండింగ్ రీయింబర్స్ మెంట్ నిదులను వెంటనే విడుదల చేయాలి ఆర్ జె ఆర్ ఎం డిగ్రీ కళాశాల వ్యవస్థాపకులు రంజిత్ అన్నారు. సోమవారం ప్రిన్సిపల్ లక్పతి ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మెలో ఆయన పాల్గొన నల్ల బ్యాడ్జి ధరించి నిరసన తెలుపుతూ బందుకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా వ్యవస్థాపకులు మాట్లాడుతూ ప్రభుత్వం గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్ రీయింబర్స్ మెంట్ నిదులు చేయడం లేదన్నారు. తక్షణమే చెల్లించి విద్యాసంస్థలు నడిచే విధంగా సహకరించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. గ్రామీణ ప్రాంతాలలో నడిచే ప్రైవేటు విద్యా సంస్థల మనుగడ ప్రశ్నార్ధకంగా మారిందని తద్వారా పేద విద్యార్థులు విద్య కోసం దూరప్రాంతాలకు వెళ్ళవలసి వచ్చే ప్రమాదం ఉందన్నారు. తక్షణమే బకాయిలు విడుదల చేసి ప్రైవేట్ సంస్థలకు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఓ యాజేష్మక్తి,అధ్యాపకులు వీరన్న, దేవేందర్, నరేందర్, ఉపేందర్, సురేష్, విద్యార్థులు తదితరులు ఉన్నారు




# అడవి పంది మాంసం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



**కొత్తగూడ సెప్టెంబర్ 15 (మేజర్ న్యూస్ (సూర్య) :** ఆహారం కోసం పంటపొలాల్లోకి వస్తున్న వన్యప్రాణులను లక్ష్యంగా చేసుకుని వేటగాళ్లు విద్యుత్ తీగలు, ఉచ్చులు వంటివి పెట్టి వేటాడుతున్నారు. కొత్తగూడ మండలం ప్రాంతంలో వన్యప్రాణులకు రక్షణ లేకుండా పోతోంది. ఈ ఏజెన్సీ ప్రాంతాల్లోనే వేటగాళ్లు రాత్రుళ్లు వన్యప్రాణుల కోసం వేటసాగిస్తున్నారు. వేటగాళ్లు కొన్నిసార్లు పట్టుబడుతున్నా, వేటను మాత్రం ఆపడం లేదు. తాజాగా కొత్తగూడ మండలంలోని సాదిరెడ్డిపల్లి నుండి మహబూబాబాద్ కి అడవి పంది మాంసాన్ని పెద్ద టిఫిన్ బాక్స్ లో పెట్టుకొని తరలిస్తుండగా కొత్తపల్లి నుండి కొత్తగూడ మధ్యలో రోడ్డు బాగా లేనందున మట్టిలో జారిపడటంతో టిఫిన్ బాక్స్ నుండి బయట పడింది. రవాణా చేస్తున్న వ్యక్తి మహబుబాబాద్ జిల్లా ఈదులపూసపల్లి గ్రామానికి చెందిన చింత సత్యం, సెంట్రల్ గవర్నమెంట్ ఉధ్యోగిగా గుర్తింపు. అటవీ శాఖ అధికారులు అదుపులోకి తీసుకునీ ఎంక్వైరీ చేసి కేసు నమోదు చేసినట్లు సమాచారం.

# ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి

## - తహసిల్దార్ రాజేష్ కు వినతి పత్రం అందించిన వికలాంగులు



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 15(మేజర్ న్యూస్ సూర్య):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేయూత పెన్షన్ దారుల పట్ల వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వికలాంగులు సోమవారం భీమదేవరపల్లి ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా కార్యాలయం తలుపులను మూసి నిరసన వ్యక్తం చేశారు.ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేయూత పెన్షన్ దారులను నిర్లక్ష్యం చేస్తుందని, అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. వికలాంగుల, వితంతు, వృద్ధాప్య, గీత, నేత, బీడీ కార్మికుల పెన్షన్లను వెంటనే పెంచి అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మార్వో రాజేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గొల్లెన బాలామణి, పెండ్యాల కుమారస్వామి, తాళ్లపల్లి కుమార్, రంగు సంపత్, అశోక్, పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీకృష్ణ జయంతి వేడుకలు





**ఆత్మకూరు సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ (సూర్య)** సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో శ్రీ వేణుగోపాల స్వామి జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. అర్చకులు ఆరుట్ల మాధవమూర్తి ఆధ్వర్యంలో విన్నపం, డోలారోహణం ,సంకీర్తన కార్యక్రమాలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు.

# ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**
**- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**



**దేవరుప్పుల సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య):** ప్రజా ప్రభుత్వ లక్ష్యం కేవలం అధికారంలో ఉండటం కాదు ప్రజల జీవిత ప్రమాణాలను మెరుగుపరచడమని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 42 మంది లబ్ధిదారులకు రూ.4204872 విలువైన కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా 22 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ .1005500 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎం సహాయనిధి పథకాలు పేద ప్రజలకు వరం లాంటివని అన్నారు. పేద ప్రజలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాటి



సురేష్ కుమార్ ఎమ్మార్వో ఆడెపు అండాలు గ్రామ పరిపాలన అధికారులు కార్యాలయ సిబ్బంది కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు మాజీ మండల అధ్యక్షులు ఉప్పల సురేష్ బాబు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు భూక్య సజ్జన్ నాయక్ కాడబోయిన గణేష్ ఎండి గులాం రసూల్ సీనియర్ నాయకులు కాసారపు ధర్మారెడ్డి మండల యూత్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న రామ్ చంద్రు నాయక్ ఓడపల్లి రవి బోనగిరి యాకస్వామి తోటకూరి పాండుకృష్ణ రెడ్డిరాజుల రమేష్ దావెర అనిల్ దౌపాటి రవి జక్కుల గంగరాజు మాజీ ఎంపీటీసీ ఎండి జాకీర్ పోతిరెడ్డి లీనారెడ్డి బానోతు మహేందర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పుల ఉప్పులయ్య ఓడపల్లి పుల్లయ్య వంగ దశరథ వరికెల రతనన్ జీ ఎన్.ఎస్.యు.ఐ మండల అధ్యక్షులు కొంగరి ఉమేష్ గుగులోతు రాజేందర్ నరేందర్ కూర్ణాల రవి మండల ముఖ్య నాయకులు సోషల్ మీడియా కో- ఆర్డినేటర్లు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి చేస్తున్న విమర్శలు బాధ్యతారాహిత్యానికి నిదర్శనం

**- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేయొద్దు**
**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్**

**ఆత్మకూరు సెప్టెంబరు 15, మేజర్ న్యూస్ (సూర్య)** పరకాల నియోజకవర్గంలో ప్రజల కోసం పారదర్శకంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేస్తున్న విమర్శలు అసత్యం అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కమలాపురం రమేష్ హెచ్చరించారు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, పది సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న సమయంలో చల్లా ధర్మారెడ్డి దౌర్జన్యాలు, గూండాయిజం, భూకబ్జాలు, అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఆ అవినీతి అక్రమాలే ఆయన రాజకీయ పతనానికి కారణమని రమేష్ పేర్కొన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి రైతుల కోసం సొసైటీలు అభివృద్ధి చేయడమే కాక, యూరియా సరఫరాలో పారదర్శకత కల్పించారని తెలిపారు. అవినీతికి పాల్పడిన చైర్మన్లను తొలగించడం తప్ప ఆయన ఎప్పుడూ అన్యాయం చేయలేదన్నారు. నీతి, నిజాయితీకి అండగా నిలిచే రేవూరి ప్రకాశ్ రెడ్డి గురించి తప్పుడు ప్రచారం చేస్తే ప్రజలే ప్రతిస్పందిస్తారని హెచ్చరించారు. పరకాల నియోజకవర్గంలో ప్రభుత్వం నుండి కోట్ల రూపాయల నిధులు తెచ్చి అభివృద్ధి సాధిస్తున్న ఎమ్మెల్యేను విమర్శించడం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి సిగ్గుచేటని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కమలాపురం రమేష్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, మాజీ జెడ్పిటిసిలు కక్కర్ల రాధిక రాజు, అంబటి రాజస్వామి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు రేవూరి జయపాల్ రెడ్డి, ఇందిరమ్మ గృహ నిర్మాణ కమిటీ సభ్యులు ఎర్ర శివారెడ్డి, మాజీ పిఏ సిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్, మాజీ సర్పంచులు కంచ రవికుమార్, నాగెల్లి సామెల్ ,మండల సమన్వయ సభ్యులు ఎనకతల రవీందర్ ,పిఎసిఎస్ డైరెక్టర్ బూర రాజేందర్, మండల జిఎంపిఎస్ అధ్యక్షులు మిరియాల కుమారస్వామి, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు భయ్యా కుమారస్వామి, గ్రామ ప్రచార కార్యదర్శి అల్వాల రవీందర్ ,మండల కాంగ్రెస్ నాయకులు కోల రమేష్, కాడబోయిన (అంజలి) రమేష్, మంతుర్తి రవీందర్, కంది కమలాకర్ రెడ్డి, జిన్నా వెంకట రమణారెడ్డి ఎండి కాజా, పాపని శ్రీనివాస్, తనుగుల ఆనందం, పాల్గొన్నారు.



# వార్డు సమస్యలను పర్యవేక్షించిన ఎమ్మెల్యే





**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 15):-** జనగామ జిల్లా కేంద్రంలోని 28 వ వార్డ్ గుండ్లగడ్డ కిష్ట బావి గ్రీన్ పార్క్ లో పాములు దోమలు విష కీటకాలు రావడంతో పార్క్ లో ఉన్న లోపల అంతా బురద, గడ్డివనంతో, చెత్త చెదారాలతో నిండి ఉంది. ఏ అధికారులు పట్టించుకోలేదు. వార్డ్ ప్రజల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే పల్లె రాజేశ్వర్ రెడ్డి వెంటనే గ్రీన్ పార్క్ ను సందర్శించి పరిసర ప్రాంతాల్ని పరిశీలించారు. వెంటనే సంబంధిత అధికారులకు పది రోజుల్లో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. తర్వాత కాలనీ వాసులు తో మాట్లాడుతూ ఈ పార్కును ఒక అందమైన ప్రదేశంగా చేస్తానని మహిళలు వాకింగ్ చేసే విధంగా మరియు పిల్లలు ఆడుకోవడానికి కావలసిన వస్తువులు, అలాగే పార్క్ లో నీటి వసతికి ట్యాంక్, అంతేకాకుండా మీకు ఏ సమస్య ఉన్న నేనున్నానని తెలిపారు.

# లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



**కొడకండ్ల,సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ సూర్య** కళ్యాణలక్ష్మి-షాదీ ముబారక్, సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి అన్నారు. కొడకండ్ల మండలంలోని రైతువేదికలో సోమవారం నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 41 మంది లబ్దిదారులకు 41,04,756/- లక్షల రూపాయల విలువైన కళ్యాణలక్ష్మి-షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం, 21 మంది అనారోగ్యంతో బాధపడుతు చికిత్స పొందిన లబ్దిదారులకు 10,62,500/- లక్షల రూ, సీఎం సహాయనిధి చెక్కులను కూడా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో మేలు చేస్తున్నాయని, పేదల పెళ్లిళ్లలో ఈ పథకాలు భరోసా కలిగిస్తున్నాయని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు సీఎం సహాయనిధి ఒక అండగా నిలుస్తోందని, ఈ సాయంతో ఎన్నో కుటుంబాలు తిరిగి నిలబడ్డాయని పేర్కొన్నారు. ప్రతి అర్హుడి ఇంటికీ ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తున్నాను. పేద ప్రజల సమస్యలను నా సమస్యలుగా భావించి, ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా శ్రమిస్తాను అని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి హామీ ఇచ్చారు. చెక్కులు అందుకున్న లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ తమ ఆర్థిక సమస్యల పరిష్కారంలో సహకరించినందుకు ఎమ్మెల్యేకి, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, తహశీల్దార్, ప్రజాప్రతినిధులు, మండల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక నాయకులు, లబ్దిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

## విద్యలో రాణించి ఉత్తములుగా ఎదగాలి. కొత్తగూడ ఎస్ఐ ఇమ్మడి రాజ్ కుమార్

**కొత్తగూడ,సెప్టెంబర్ 15 ( మేజర్ న్యూస్ సూర్య)** విద్యార్థులు యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని చదువుపై శ్రద్ధ చూపి జీవిత లక్ష్యం సాధనకై ముందుకు సాగి ఉత్తములుగా స్థిరపడాలని నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని ఎస్ఐ ఇమ్మడి రాజ్ కుమార్ అన్నారు. జెడ్ పి హెచ్ ఎస్ ఓటాయి పాఠశాలను చేరుకొని విధ్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ. యువత



అంతా చెడు వ్యసనాలకు బానిస కాకుండా సమాజంలో మంచి మనుషులుగా ఎదగాలన్నారు విద్యార్థులు ఎలాంటి నేరాలకు వ్యసనాలకు లోను కాకుండా జాగ్రత్త వహించాల న్నారు ఒక్కసారి కేసు అయితే భవిష్యత్తులో ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగం రాదనే విషయం, గుర్తుంచుకోవాలన్నారు. తల్లిదండ్రులు ఒక ఆశతో పిల్లల్ని చదివిస్తుంటారని వాళ్ళ ఆశను నిలబెట్టే బాధ్యత విద్యార్థుల మీద ఉందన్నారు. బాల్య దశ నుంచే మంచి నడవడిక, మంచి ప్రవర్తన, క్రమశిక్షణ ను అలవాటు చేసుకుని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మంచి వ్యక్తిత్వాన్ని అభివృద్ధి పరుచుకోవాలని సూచించారు. అలాగే ఫోక్స్ యాక్ట్, డ్రగ్స్ అంశాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ ప్రధానోపాధ్యాయులు అజ్మీరా కోటేశ్వర్, వన ప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య, ఇస్లావత్ రాజు, సుధాకర్, రమ, శ్యామల పాల్గోన్నారు.

# కేసముద్రం మండలంలోని కొన్ని గ్రామాలకు వైద్యం దూర భారం

## - ఇనుగుర్తి,నెల్లికుదురు నుండి కేసముద్రం పీహెచ్సీ పరిధిలోకి మార్చాలి
## - డీఎంఅండ్‌హెచ్‌ఓ కు వినతి పత్రం అందజేసిన డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి

**కేసముద్రం:సెప్టెంబర్ 15:** కేసముద్రం మండలంలోని కొన్ని గ్రామాలు ఇనుగుర్తి, నెల్లికుదురు పీహెచ్సి పరిధిలో కొనసాగు తున్నాయని, ఆయా గ్రామాలను వెంటనే కేసముద్రం పీహెచ్సీ పరిధిలోకి మార్చాలని కోరుతూ డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంబటి మహేందర్ రెడ్డి మాట్లా డుతూ.. ఈ సందర్భంగా అంబటి మహేందర్ రెడ్డి వినతి పత్రంలో తెలిపిన వివరాలు ప్రకారం..కేసముద్రం మండల పరిది ,లోని గ్రామాలు ఇనుగుర్తి మండల కేంద్రంలోని పీహెచ్సీ పరిధిలో కొనసాగుతున్నాయి.ఆ గ్రామాలు కల్వల, మున్సిపాలిటీ పరిధిలో కలిసిన అమీనాపురం, సప్పిడి గుట్ట గ్రామపంచాయతీ, మహమూద్ పట్నం జిపి తౌర్య తండా జిపి, భూక్యారాం తండా జిపి, ఈ గ్రామాల ప్రజలతో పాటు నెల్లికుదురు మండలం నుండి కేసముద్రం మండలంలో కలిసిన నారాయణపురం గ్రామపంచాయతీ, పీక్లా తండ జిపి, క్యాంపు తండ జిపి లలోని ప్రజలు ప్రాథమిక చికిత్స కోసం నెల్లికుదురు మండలం వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. ప్రజల దూర భారాన్ని దృష్టిలో పెట్టుకొని కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోకి మార్చి పేద ప్రజలకు ప్రాథమిక వైద్యం అందే విధంగా చర్యలు తీసుకోవాలని డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు.



# ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి

## - పెన్షన్స్ పెంచకుంటే ఉద్యమం ఉధృతం చేస్తాం : ఎమ్మార్పీఎస్,వీ హెచ్ పి ఎస్
## - హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిర్రు నగేష్ ,ఎమ్ ఎస్ పి జనగామ జిల్లా అధికార ప్రతినిధి సందేనా రవీందర్

**లింగాలగణపురం సెప్టెంబర్ 15, ( మేజర్ న్యూస్ సూర్య ) :** లింగాలగణపురం మండల కేంద్రంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు విహెచ్ పి ఎస్ మండల అధ్యక్షుడు పోరెడ్డి.భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వికలాంగుల ల,వితంతువుల,పెన్షన్ దారుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్ ఎస్ పి జనగామ జిల్లా అధికార ప్రతినిధి సందేన రవీందర్ మాదిగ, వి హెచ్ పి



ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిర్రు.నగేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు వృద్ధులకు, వితంతువులకు 2000 నుండి 4000 వరకు వికలాంగులకు 4000 నుండి 6000 వరకు పెన్షన్లు పెంచి ఇస్తామని మాట ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచిన ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండ దాటి వేసే ప్రయత్నం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నిలదీయడానికి లింగాలగణపురం మండలం తహసీల్దార్ కార్యాలయన్ని ముట్టడించడం జరిగింది. అదే విధంగా లింగాలగణపురం మండలంలో ఉన్నటువంటి వికలాంగులు, వృద్ధులు,వ వితంతువులు, బిడి, గీత, నేత, నూతన పెన్షన్ దారులందరూ పెద్దా ఎత్తున ఈ ముట్టడి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు వి హెచ్ పి ఎస్ నాయకులు కుంటి వెంకటమ్మ, గట్టగల్ల యాదగిరి, గంగాదేవి లక్ష్మయ్య, యారా చంద్రయ్య, వృద్ధులు, రగల్ల రాములు, ఎడ్ల స్వామి, పులికరపు స్వామి, టంగుటూరు నరసయ్య, ప్యాట నరసమ్మ, కుంటి యాదమ్మ, ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు నల్ల ఉపేందర్, గండి కరుణాకర్, కళాకారులు నల్ల ఆంజనేయులు, చేయూత పించిందారుల గ్యార ఎల్లయ్య, రగాళ్ళ పోచమ్మ, గట్టగల్ల ఎల్లయ్య, పాల్గొన్నారు



# ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు పొందిన రేష్మా



**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్15):-** జనగామ పట్టణంలో ఎర్రగుట్ట ఎంపీపీఎస్ ఎర్రకుంట తండా పాఠశాల 2024 డీఎస్సీ ద్వారా నియమించబడిన ఎస్జీటీ ఉపాధ్యాయురాలు రేష్మా విశిష్ట విజయాన్ని సాధించారు. జనగాం మండలంలోని ఎంపీపీఎస్ ఎర్రకుంట తండా పాఠశాల గత కొన్ని సంవత్సరాలుగా మూతపడి ఉండగా, ఆమె బడి బాట కార్యక్రమం ద్వారా తిరిగి ప్రారంభించి, 45 మంది విద్యార్థులను చేర్పించడంలో కీలక పాత్ర పోషించారు. వీరిలో ప్రైవేట్ పాఠశాలల నుండి వచ్చిన 30 మంది విద్యార్థులు ఉండటం విశేషం.విద్యాపట్ల అంకితభావాన్ని చాటిన రేష్మా పాఠశాలకి కొత్త ఊపుని తీసుకువచ్చారు. ఆమె కృషి వలన ప్రభుత్వ పాఠశాలపై తల్లిదండ్రులు, సమాజంలో నమ్మకం మరింత బలపడింది. ఈ విశిష్ట సేవలకు గుర్తింపుగా ఆమెకు మండల ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు లభించింది. పిల్లల భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేస్తూ నిజమైన మార్పు తీసుకురావచ్చని రేష్మా గారి ప్రయాణం ఉపాధ్యాయులందరికీ ఆదర్శంగా నిలిచింది.

# ఆదివాసీల కొత్తల పండగ(పెద్దల పండగకు)సెలవు మంజూరు చేయాలి

## - తుడుం దెబ్బ సంఘం నాయకులు, కుంజా నర్సింగరావు, పూనేం సందీప్ దొర



**కొత్తగూడ సెప్టెంబర్ 15 (మేజర్ న్యూస్ (సూర్య)** ఉత్తర కార్తె మొదటి పాదం లో వచ్చే బుధ, గురు వారాలలో ఆదివాసీ లు ఇష్టంగా వారి ఆచార కట్టు బట్లు సాంస్కృతి-సంప్రదాయలతో జరుపుకునే కొత్తల పండుగ (పెద్దల పండుగ ) సెప్టెంబర్ 17 న ఉన్నందున ఆదివాసీలందరు వారి గూడెం లలో ఆదివాసీ దొర పటేళ్ళు,ప్రజలు ఎంతో ఘనంగా జరుపుకుంటారు. ఈ కొత్తల పండగకు ఐ టి డి ఏ పరిధిలో ఉన్న 29 శాఖల ఆదివాసీ ఉద్యోగులకు సెలవు మంజూరు చేయాలనీ అలాగే ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న విద్య సంస్థలకు సెలవు ప్రకటించాలని ఐ టి డి ఏ ఏటూర్ నాగారం పి ఓ కు ఆఫీస్ లో ఏ పి ఓ కు మేమేరండం ఇవ్వడం జరిగింది.

**ఉమ్మడి మండలంలో గిరిజన దర్బార్ ను కొనసాగించాలి -తుడుం దెబ్బ**

ఉమ్మడి కొత్తగూడ మండల కేంద్రంలో ఉన్న ఆదివాసీ ప్రజలు తమ సమస్యలు ఐ టి డి ఏ పి ఓ కు తెలపలంటే ఐ టి డి ఏ ఆఫీస్ దూరం ఉన్నందున ఆదివాసీలు తమ సమస్యలు చెప్పుకోలేక పోతున్నారు ఇంతక ముందు ఉమ్మడి మండలంలో నిర్వహించిన గిరిజన ధర్బార్ ను కొనసాగించాలని ఆదివాసీల సమస్య లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఐ టి డి ఏ పి ఓ కు ఆఫీస్ లో ఏ పి ఓ కు మేమేరండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి-తుడుం దెబ్బ సంఘ నాయకులు కుంజా నర్సింగ రావు, పూనేం సందీప్ దొర పాల్గొన్నారు.